ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ మున్ముందుకు మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

THURSDAY 01ST JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 272 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 01 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 272 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కోర్టుకు ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టు

- **డాలర్ల రూపంలో మూవీ ప్రింట్లకు చెల్లింపులు**

హైదరాబాద్,డిసెంబర్31 ఐబొమ్మ రవి కస్టడీ రిపోర్టును పోలీసులు బుధవారం కోర్టుకు సమర్పించారు. అందులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు రకాలుగా సినిమా ప్రింట్‌ను రవి కొనుగోలు చేశారు. నార్మల్ ప్రింట్‌కు 100 డాలర్లు, హెచ్‌డీ ప్రింట్‌కు 200 డాలర్లు చెల్లించాడు. అతడికి సంబంధించిన ఏడు ఖాతాలను పోలీసులు గుర్తించారు. వాటిలో రూ.13.40 కోట్ల నగదు ఉన్నట్లు పోలీసులు కనుగొన్నారు. బెట్టింగ్ యాడ్‌ల ద్వారా రూ.1.78 కోట్లు కూడబెట్టినట్లు గుర్తించారు. ఇక ఐబొమ్మ రవి సోదరి చంద్రికకు రూ. 90 లక్షల నగదు పంపినట్లు పోలీసులు అతడి ద్వారా తెలుసుకున్నారు. అయితే ఈ నగదు లావాదేవీలన్నీ ఐబొమ్మ రవి డాలర్ల రూపంలోనే చేసినట్లు గుర్తించారు. ఇక రాకేష్ అనే వ్యక్తి ద్వారా ట్రైడ్ మార్క్ లైసెన్స్, బెట్టింగ్, పైరసీ ద్వారా వచ్చిన నగదుతో రవి జల్సాలు చేసినట్లు పోలీసులు కనుగొన్నారు.

## అసలు దుర్యోధన, దుశ్శాసన మమతాయే

- **మండిపడ్డ బిజెపి నేత సంబిత్ పాత్ర**

కోల్‌కతా,డిసెంబర్31అక్షరం న్యూస్)

కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను దుశ్శాసనుడితో పోలుస్తూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. దేశ హోం మంత్రిని బెదిరించడం ఏమిటని నిలదీసింది. పశ్చిమబెంగాల్‌కు దుర్యోధనుడు, దుశ్శాసనుడు కూడా మమతా బెనర్జీయేనని అభివర్ణించింది. ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు మూడు రోజుల పర్యటనకు వచ్చిన కేంద్ర హోం మంత్రిని టీఎంసీ అధినేత్రి బెదిరించారని బీజేపీ ప్రతినిధి సంబిత్ పాత్ర తప్పుపట్టారు. తాము తలుచుకుని ఉంటే మమతా బెనర్జీని ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించిన చోటు నుంచి బయటకు అడుగు పెట్టకుండా చేసేవాళ్లమని అన్నారు. 'ఆ పని చేయకపోవడం మీ అదృష్టం' అని మమతను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మీరు బెదిరించినది ఆమిత్‌షాను కాదని, ఇండియాను బెదిరించారని అన్నారు. వరుసగా మూడు కీలక ఎన్నికలను తృణమూల్‌కు అప్పగించి ఓటమిపాలైనా ఈసారి మాత్రం బీజేపీ మూడింట రెండు వంతుల మెజారిటీతో బెంగాల్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని సంబిత్ పాత్ర ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ రాజు బిస్తా మాట్లాడుతూ, హోం మంత్రి అమిత్‌షాపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం గౌరవం లేకుండా ఉన్నాయని, ఒక ముఖ్యమంత్రి ఈ తరహాలో మాట్లాడటం

సరికాదని అన్నారు. బీజేపీ కూడా ఇదే తరహా మాటలు మాట్లాడగలదని, కానీ అది తమ సిద్ధాంతం

➤ మిగతా 2వ పేజిలో..



## ప్రళయ్ పరీక్షలు సక్సెస్

**రెండు క్షిపణులను ఒకేసారి పరీక్షించిన డీఆర్‌డీవో**

న్యూఢిల్లీ: దేశీయంగా అభివృద్ధి చేసిన 'ప్రళయ్' క్షిపణికి సంబంధించి ప్రయోగ పరీక్షలు సక్సెస్ అయ్యాయి. బుధవారం ఒడిశా తీరంలో ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను, వాటి సామర్థ్యాలను విజయవంతంగా పరీక్షించారు. 'ప్రళయ్' అనేది డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన అత్యాధునిక, వ్యూహాత్మక బాలిస్టిక్ మిస్సైల్.ధ్వని వేగం కంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో

➤ మిగతా 2వ పేజిలో..

## 2025 సంవత్సరానికి శుభం కార్డు

**లాభాల్లో ముగిసిన సూచీలు**



ముంబై,డిసెంబర్31అక్షరం న్యూస్)

గత నాలుగు సెషన్లుగా నష్టాలతోనే పయనం సాగించిన దేశీయ సూచీలు బుధవారం మాత్రం లాభాల జోరు అందుకుని 2025 సంవత్సరానికి శుభం పలికాయి. ముఖ్యంగా స్టీల్ స్టాక్స్ భారీ లాభాలను అందుకోవడం

➤ మిగతా 2వ పేజిలో..

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

- రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో సమృద్ధిగా నిల్వలు
- రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు
- రబీకి అవసరమైన 10.40 లక్షల టన్నులు యూరియా
- ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- లక్ష టన్నులు అదనంగా యూరియా కొనుగోలు చేసిన రైతులు
- యాప్ అమలు చేస్తున్న జిల్లాలలో ఎటువంటి ఇబ్బందులు లేవు
- యాప్‌పై దుష్ప్రచారం చేస్తూ తప్పుదోవ పట్టించే యత్నం
- యూరియా పంపిణీపై వ్యవసాశాఖ మంత్రి తుమ్మల వివరణ



హైదరాబాద్,డిసెంబర్31 అక్షరం న్యూస్) రాష్ట్రంలో ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని, అన్ని జిల్లాల్లో సమృద్ధిగా నిల్వలు ఉన్నప్పటికీ రైతులలో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బీ సీజన్‌కు అవసరమైన మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో ఇప్పటికే సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ నెల అమ్మకాలతో పోలిస్తే, ఈ డిసెంబర్‌లో రైతులు లక్ష మెట్రిక్ టన్నుల మేరకు అదనంగా యూరియా కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ఏడాది రబీ సీజన్‌లో 79.54 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 13.89 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగైనట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఇందులో ప్రధాన పంటలైన వరి 3.94 లక్షల ఎకరాల్లో నాట్లు పూర్తవగా, మొక్కజొన్న 5.45 లక్షల ఎకరాల్లో సాగైనట్లు తెలిపారు. ప్రస్తుతం దుక్కిలో వేసుకునే డి.ఏ.పీ మరియు కాంప్లెక్స్ ఎరువులను రైతులు అధికంగా కొనుగోలు చేస్తున్నారని, మొక్కజొన్న సాగు చేస్తున్న జిల్లాలలో మరియు కొన్నిచోట్ల రైతులు ముందస్తు జాగ్రత్తగా యూరియా బస్తాలు కూడా కొనుగోలు చేస్తున్నారని మంత్రి చెప్పారు. అయితే ముందుగానే అవసరమైన మేరకు ఎరువులను రాష్ట్రానికి తెప్పించి నిల్వ ఉంచినందున రైతులకు ఎక్కడా కొరత లేకుండా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఇప్పటికే రైతులకు సుమారు 4 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు మంత్రి వెల్లడించారు. సొసైటీకి గానీ,

➤ మిగతా 2వ పేజిలో..

## హిందూ జంటలు కనీసం ఇద్దరిని కనాలి

**అసోం సిఎం హిమంత్ బిశ్వ శర్మ పిలుపు**

గౌహతి,డిసెంబర్31 అక్షరం న్యూస్)

జనాభా పెరుగుదలకు యువత ఆలోచన చేయాలని అస్సాం ముఖ్యమంత్రి, బీజేపీ సీనియర్ నేత హిమాంత బిశ్వశర్మ సంతానం మరోసారి కామెంట్స్ చేశారు. అస్సాంలోని హిందూ జంటలు ఒక్క సంతానంతో

➤ మిగతా 2వ పేజిలో..

## పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

**విభజన చట్టం ప్రకారం వస్తువుల పంపిణీ**

హైదరాబాద్,డిసెంబర్31 అక్షరం న్యూస్)

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ ఏర్పాటు అయింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉంచిన పురాతన వస్తువుల విభజన కోసం ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం -2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య వస్తువుల పంపకం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ ఛైర్ పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్ పర్సన్ తేజస్వీ పొడపాటి నియామకం జరిగింది. కన్వీనర్‌గా పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్‌ను ప్రభుత్వం నియమించింది. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్

➤ మిగతా 2వ పేజిలో..

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి



**ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై కెటిఆర్ ఆవేదన**

హైదరాబాద్,డిసెంబర్31అక్షరం న్యూస్)ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థి ఎంజెల్ చక్మ కిరాతక హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన దేశంలో పెరుగుతున్న విద్వేషానికి, జాత్యహంకారానికి పరాకాష్ట అని ఆయన సోషల్ మీడియా వేదికగా ధ్వజమెత్తారు. జాత్యహంకారం అనేది నాగరిక సమాజానికి పట్టిన అంటువ్యాధి అంటూ కేటీఆర్ స్పష్టం చేశారు. త్రిపురకు చెందిన ఎంజెల్ చక్మ మరియు అతని సోదరుడు మైఖేల్ డెహ్రాడూన్‌లో ఉన్న సమయంలో, కొందరు దుండగులు వారి రూపంపై జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమా నించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన

➤ మిగతా 2వ పేజిలో..

## మహా కమిషనరేట్‌గా హైదరాబాద్

- 72 పీఎస్‌లతో ఏర్పాటు
- మూడు కమిషనరేట్ల నుంచి కొత్తగా సిటీ పరిధిలోకి..
- శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు హైదరాబాద్‌లోనే..
- జోన్ల పేర్లు మార్పు.. కొత్త పీఎస్‌లతో కూర్పు
- అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం



సిటీబ్యూరో, డిసెంబర్ 31అక్షరం న్యూస్)

హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ స్వరూపం మారిపోయింది. గతం కన్నా ఎక్కువ పరిధికి సిటీ పోలీసింగ్ విస్తరించింది. జీహెచ్ఎంసీ పునర్ వ్యవస్థీకరించిన నేపథ్యంలో పోలీసింగ్‌కు అనుకూలంగా ఉండేలా హైదరాబాద్‌లో నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేస్తూ హోం సెక్రటరీ సీవీ ఆనంద్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇంతకుముందున్న హైదరాబాద్, సైబరాబాద్ పేర్లు అలాగే ఉంచి రాచకొండ పేరును మల్కాజిగిరిగా మార్చి, ఫ్యూచర్‌సిటీ పేరుతో కొత్త

➤ మిగతా 2వ పేజిలో..

# యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ

➢ మొదటి పేజి తరువాయి

రిటైల్ షాప్‌కు గానీ వచ్చే ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందుతున్నాయని చెప్పారు. మండల అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, సహాయ సంచాలకులు అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా యూరియా సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. డీలర్ల వద్ద ఉన్న నిల్వల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయాలని, అందరూ ఒకే కేంద్రానికి వచ్చి ఇబ్బందులు పడకుండా మండలాల్లో ఉన్న అన్ని రిటైల్ కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. ÷ూప్ అమలవుతున్న జిల్లాలలో యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం లేదని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 5 జిల్లాల్లో దాదాపు లక్ష మంది రైతులు యాప్ ద్వారా 3.19 లక్షల యూరియా బస్తాలు కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

## అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర

### అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే

హన్మకొండ,డిసెంబర్31 మినీ మేడారంగా పేరొందిన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అగ్రంపహాడ్‌లో సమ్మక్క-సారలమ్మను ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహించవద్దని, రహదారికి ఇరువైపులా విద్యుత్తు దీపాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్రంలో యానిమల్ కంటింజెంట్

న్యూఢిల్లీ,డిసెంబర్31 గణతంత్ర దినోత్సవంలో ఈయేడు జంతువుల పరేడ్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ఈ మేరకు కొత్తంగా ప్రయోగం చేయబోతున్నారు. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో వచ్చే ఏడాది జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల కవాతులో ఈసారి ఓ అరుదైన కంటింజెంట్ చేరనుంది. గణతంత్ర దినోత్సవ పరేడ్ లో తొలిసారిగా యానిమల్ కంటింజెంట్ ను తీసుకురావడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రీమౌంట్ అండ్ వెటర్నరీ కార్ప్స్ విభాగానికి చెందిన శిక్షణ పొందిన జంతువులను ఈ కవాతులో ప్రదర్శించనున్నామని అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత సవాళ్లతో కూడిన సరిహద్దుల వద్ద భద్రత కోసం సైనికులు ఉపయోగించే బాక్ట్రియన్ జాతికి చెందిన రెండు ఒంటెలు, నాలుగు గుర్రాలు, నాలుగు డేగలు, పది స్వదేశీ జాతి ఆర్మీకి చెందిన జాగిలాలు, ఇప్పటికే సేవల్లో ఉన్న మరో ఆరు జాగిలాలు ఈ బృందంలో ఉన్నాయి.

## యూరియా కష్టాలపై పట్టింపులేని ప్రభుత్వం

### రైతులను ఆదుకోవడంలో సిఎం రేవంత్

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శలు

నల్లగొండ,డిసెంబర్31 రైతులకు ఎరువులు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శలు గుప్పించారు. యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతమని అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని త్రిపురారం మండలంలో పార్టీ స్థానిక నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. పొంకనాల రేవంత్‌రెడ్డి యాప్ పేరుతో రైతులను ఇబ్బందులు పెడుతున్నడని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ యాప్ వాడటం తెల్వక రైతులు ఇబ్బందులు పడుతున్నరని చెప్పారు. యాప్‌లో ఎకరాకు మూడు బస్తాల యూరియాకు బదులు ఒక బస్తా మాత్రమే ఫీడ్ చేసుకునేలా సెట్ చేశారని ఆరోపించారు. పోనీ ఒక బస్తా అయినా తీసుకుందామని, యాప్‌లో ఫీడ్ చేయించుకుని ఎరువుల దుకాణానికి వెళ్తే.. అక్కడ స్టాక్ లేదని చెబుతున్నారని విమర్శించారు.యాప్‌లో స్టాక్ చూపిస్తున్నదని, స్టోర్‌కు మాత్రం యూరియా రాలేదని ఎరువుల దుకాణదార్లు జవాబిస్తున్నారని భగత్ చెప్పారు. ఈ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంవల్లే రైతులకు ఈ ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ సర్కారు యాప్‌లను తీసేసి రైతులకు మునుపటిలాగే నేరుగా యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## జనగామలో రోడ్డు ప్రమాదం

### విజయవాడకు చెందిన వ్యక్తి మృతి

జనగామ,డిసెంబర్31 :జనగామ- సూర్యాపేట జాతీయ రహదారిపై లింగాల గణపురం మండలం వడిచర్ల సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని విజయవాడకు చెందిన సయ్యపురాజు, రాంప్రసాద్, లవ కుమార్, శరత్ కుమార్ రామగుండంలో జరిగిన ఈవెంట్‌కు వెళ్లి తిరిగి వస్తున్నారు. వడిచెర్ల సమీపంలో జనగామ వైపు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపారు. ఈ క్రమంలో నిద్రమత్తులో ఉన్న కారు డ్రైవర్ డీసీఎంను గమనించకుండా ఎదురుగా వెళ్లి ఢీకొట్టాడు. ఈ సంఘటనలో కారులో ఉన్న విజయవాడ చెందిన సయ్యపురాజు విష్ణువర్ధన్ అలియాస్ బబ్లు(32) అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా జనగామ హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని జనగామ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రామంలో పారిశుద్ధ్యానికి శ్రీకారం

### సర్పంచ్‌తో కలసి చీపురు పట్టిన జనం

హన్మకొండ,డిసెంబర్31 గ్రామాభివృద్ధిలో పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తూ గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు నడుం బిగించారు. ఊరంత చీపురు పట్టి వీధులు, రోడ్లు శుభ్రం చేసి పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో బుధవారం సర్పంచ్ గుంటిపల్లి రేణుక ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు ఊరంత ఊడ్చి, డ్రైనేజీలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల అధికారులు సైతం భాగస్వాములై కదిలారు. కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలు, సరికొత్త సంస్కరణలతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ రేణుక స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ ఎంపీడీవో అనిల్ కుమార్, తహసీల్దార్ సదానందం, ఎంపీవో అఫ్జల్ పాషా, ఉపసర్పంచ్ కుమారస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పురాతన వస్తువుల విభజన కోసం కొత్త కమిటీ

➢ మొదటి పేజి తరువాయి

యూనివర్సిటీలో చరిత్ర విభాగ విశ్రాంత హెచ్ వోడీ ప్రొఫెసర్ వకులా భరణం రామకృష్ణతో పాటు పురావస్తు శాఖ, మ్యూజియంలో ఉన్నత హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన పలువురు అధికారులు ఉన్నారు. పురాతన వస్తువుల విభజన కోసం తెలంగాణ రాష్ట్ర కమిటీలతో కొత్తగా ఏర్పాటైన కమిటీ సమావేశం కానుంది. రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువులను గుర్తించి, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీకి ఈ కమిటీ చర్యలు తీసుకోనుంది. పురాతన వస్తువులను రాష్ట్రాకి బదిలీ చేయడం సహా మ్యూజియంలో భద్ర పరిచే చర్యలు తీసుకోనుంది. ఇందుకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని పురావస్తు , మ్యూజియంల కమిషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మహా కమిషనరేట్‌గా హైదరాబాద్

➢ మొదటి పేజి తరువాయి

కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు.

హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్లు , వాటి పరిధి, అందులోకి వచ్చే జోన్లు, డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల వివరాలను ఈ నోటిఫికేషన్లలో పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీలో ఉన్న జోన్ల పేర్లను మార్చారు. ఇంతకుముందు సీవీ ఆనంద్ హయాంలో సౌత్, ఈస్ట్, వెస్ట్, సెంట్రల్, నార్త్, సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్, ఈమేరకు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ స్వరూపం పూర్తిగా మారిపోయి అతిపెద్ద పోలీస్ కమిషనరేట్‌గా రూపొందింది. ప్రస్తుతం ఉన్న సీపీ సజ్జనార్ మరోసారి అధికారికంగా కొత్త కమిషనరేట్‌కు సిపిగా బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కొన్ని పీఎస్‌ల పరిధి పెంచడంతో పాటు మరికొన్ని ప్రాంతాలను ఆయా పీఎస్‌ల పరిధి నుంచి తొలగించి మరో కమిషనరేట్‌కు కలిపారు. ఇదంతా పోలీసింగ్ సక్రమంగా జరగడానికేనంటూ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

### శంషాబాద్ వరకు సిటీ కమిషనరేట్..!

కొత్తగా చేర్చిన ప్రాంతాలతో సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధి శంషాబాద్ వరకు పెరిగింది. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 7 జోన్లు, 26 డివిజన్లు, 72 పోలీస్‌స్టేషన్లను ఏర్పాటు చేశారు. గతంలో హైదరాబాద్ సిటీ కమిషనరేట్‌లోని నార్త్‌జోన్‌లో ఉన్న బేగంపేట, గోపాలపురం, బోయిన్‌పల్లి, తుకారాంగేట్, మారేడ్‌పల్లి, బొల్లారం, తిరుమలగిరి, కారా?నా పిఎస్..మొత్తం 8 పోలీస్ స్టేషన్లను మల్కాజిగిరి కమిషనరేట్‌లో కలుపుతూ హెూం సెక్రటరీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు సిటీ కమిషనరేట్‌లోకి సైబరాబాద్ కమిషనరేట్‌నుంచి 5 పీఎస్‌లు, పాత రాచకొండ ప్రస్తుత మల్కాజిగిరి కమిషనరేట్ నుంచి 4 పీఎస్‌లు చేర్చారు.

పాత జోన్ల స్థానంలో కొన్ని మార్పులు చేసి కొత్తగా ఏడు జోన్లను,చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్1,2, సికింద్రాబాద్, రాజేంద్రనగర్, శంషాబాద్ పేర్లతో ఏర్పాటు చేశారు. నోటిఫికేషన్ ప్రకారం సౌత్‌జోన్, సౌత్‌ఈస్ట్ జోన్లను కలిపి చార్మినార్ జోన్‌గా చేసి అందులో 15 పీఎస్‌లు, ఇప్పటివరకు సౌత్‌వెస్ట్ మొత్తం పీఎస్‌లతో పాటు సెంట్రల్, వెస్ట్, ఈస్ట్‌జోన్లలో ఒక్కొక్క పీఎస్‌లు కలిపి గోల్కొండ జోన్‌గా 14 పోలీస్‌స్టేషన్లు, వెస్ట్‌జోన్‌లోని కొన్ని పిఎస్‌లతోపాటు సైబరాబాద్‌లోని సనత్‌నగర్ పీఎస్ కలిపి ఖైరతాబాద్ 1 జోన్‌గా 7 పోలీస్‌స్టేషన్లు, సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్లు కలిపి 8 పీఎస్‌లతో ఖైరతాబాద్ 2 జోన్, హైదరాబాద్ కమిషనరేట్‌లోని సౌత్‌ఈస్ట్, సౌత్ జోన్లతో పాటు రాజేంద్రనగర్ జోన్‌లోని పీఎస్‌లు కలిపి మొత్తం 10 పీఎస్‌లతో రాజేంద్రనగర్ జోన్‌ను ఏర్పాటు చేశారు.

### 14 పీఎస్‌లతో కొత్తగా..

సెంట్రల్ ఈస్ట్, నార్త్‌జోన్లలోని 14 పీఎస్‌లతో కొత్తగా సికింద్రాబాద్ జోన్ ఏర్పాటు చేయగా,రాచకొండలో నాలుగు, సైబరాబాద్‌లో ఒక పీఎస్ కలిపి ఐదు పీఎస్‌లతో శంషాబాద్ జోన్‌ను ఏర్పాటు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. మీర్‌పేట పీఎస్‌లో భాగంగా ఉన్న బడంగ్‌పేట ప్రాంతాన్ని ఒక కొత్త పిఎస్‌గా రూపొందిస్తూ బడంగ్‌పేట పేరుతో కొత్త పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. పటేల్‌నగర్ వార్డును అంబర్‌పేట పీఎస్‌లో, తుకారాంగేట్ పీఎస్ పరిధిలో ఉన్న అడ్డగుట్ట, లాలాపేట వార్డును లాలాగూడ పీఎస్‌లో కలపగా,ఎర్రగడ్డ, బీకే గూడ, సనత్‌నగర్ ప్రాంతాలను సనత్‌నగర్ పీఎస్‌లో , బేగంపేట వార్డు నుంచి ఎయిర్‌పోర్ట్ కంటోన్మెంట్ వరకు పంజాగుట్ట పీఎస్‌లో , గోపాలపురం పీఎస్ పరిధిలోని మెట్టుగూడ వార్డును చిలకలగూడ పీకు కలిపారు. ఓయూ పీఎస్ లిమిట్స్‌లో ఉన్న హబ్సిగూడ ఏరియాను ఓయూనుంచి తొలగించారు.

## వరుస ఘటనలపై మంత్రి ఆనం హెచ్చరిక

నెల్లూరు,డిసెంబర్31 ఆలయాల్లో తప్పులు,అపచారాలు జరిగితే ఉపేక్షించబోమని, ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి హెచ్చరించారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ఆత్మకూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. ఘటనలపై వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టామని, పూర్తి స్థాయిలో విచారించి చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కోనసీమ జిల్లాలోని ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపుల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించి అరెస్ట్ చేశారు. ఆలయ సిబ్బందిపై కక్షతో అర్ధరాత్రి వేళ నిందితుడు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తేలింది. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే ఆలయంలో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు చేపట్టారు.

## అసలు దుర్యోధన, దుశ్శాసన మమతాయే

➢ మొదటి పేజి తరువాయి

కాదని పేర్కొన్నారు. కాగా, మమతా బెనర్జీ వ్యాఖ్యలపై అమిత్‌షా ఇంతవరకూ స్పందించలేదు.బంగ్లా సరిహద్దుల నుంచి దేశంలోనికి అక్రమ చొరబాట్లకు మమతా బెనర్జీనే కారణమంటూ అమిత్‌షా మంగళవారంనాడు తప్పుపట్టారు. చొరబాట్లదార్లను తమ ఓటు బ్యాంకుగా ఆమె మార్చుకున్నారని ఆరోపించారు. సరిహద్దు ఫెన్సింగ్‌కు భూములు అడుగుతూ తాము ఏడు లేఖలు రాసినా సీఎం స్పందించలేదన్నారు. టీఎంసీ పాలనలో హింస, అవినీతి రాజ్యమేలాయని ఆరోపించారు. చొరబాట్ల సమస్య కేవలం రాష్ట్ర సమస్య కాదని, జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలపై మమత తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 'బెంగాల్‌కు ఒక దుశ్శాసనుడు వచ్చారు. ఎన్నికలు దగ్గరపడే కొద్దీ దుశ్శాసన, దుర్యోధనులు కనిపించడం మొదలవుతుంది. సమాచార సేకరణ కోసం దుశ్శాసనుడు వచ్చారు. పెన్సింగ్ కోసం మమతా బెనర్జీ భూములివ్వలేదని ఇవాళ వాళ్లు చెబుతున్నారు. నేను భూములు ఇవ్వకపోతే ఏమి జరిగి ఉండేది? పేట్రాపోల్‌లో భూములు ఇచ్చింది ఎవరు? ఆండాల్‌లో భూములు ఎవరిచ్చారు?' అని మమతాబెనర్జీ ప్రశ్నించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎస్‌ఐఆర్ పేరుతో ప్రజలను వేధింపులకు గురిచేస్తున్నారని బీజేపీని తప్పుపట్టారు.

## ప్రళయ్ పరీక్షలు సక్సెస్

➢ మొదటి పేజి తరువాయి

ప్రయాణించగలదు. అంతేగాక తక్కువ ఎత్తులో ప్రయాణించి, శత్రువుల రాడార్‌లను తప్పించుకోగలదు. అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను కలిగివుంది. ఏకకాలంలో పలు లక్ష్యాలను ఛేధించేందుకు వివిధ రకాల వార్‌హెడ్స్‌ను మోసుకెళ్లటం దీని ప్రత్యేకత.

## 2025 సంవత్సరానికి శుభం కార్డు

➢ మొదటి పేజి తరువాయి

సూచీలకు కలిసొచ్చింది. అలాగే క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పట్టడం, కనిష్టాల వద్ద మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం, అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మార్కెట్లను ముందుకు నడిపాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలతో రోజును ముగించాయి గత సెషన్ ముగింపు (84, 675)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం 100 పాయిట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా అదే జోష్‌ను కొనసాగించింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 750 పాయింట్లకు పైగా లాభపడి 85, 437 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 545 పాయింట్ల లాభంతో 85, 220 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 190 పాయింట్ల లాభంతో 26, 129 వద్ద స్థిరపడింది ్గ÷న్సెక్స్‌లో హిందుస్థాన్ పెట్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, సెయిల్, బీపీసీఎల్, ఎల్ అండ్ టీ్గ÷నాన్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. వోడాఫోన్ ఐడియా, హిందుస్థాన్ జింక్, పీబీ ఫిన్‌టెక్, టీసీఎస్, కెఫిన్ టెక్నాలజీస్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 410 పాయింట్లు లాభపడింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 570 పాయింట్లు ఎగబాకింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

## జాత్యహంకారం సమాజానికి పట్టిన అంటువ్యాధి

➢ మొదటి పేజి తరువాయి

జాత్యహంకార వ్యాఖ్యలు చేస్తూ అవమానించారు. దీనిపై ప్రతిఘటించినందుకు గాను వారిపై కత్తులు, రాడ్లతో కిరాతకంగా దాడి చేశారు. 'మేము భారతీయులమే.. మా జాతీయతను నిరూపించుకోవడానికి ఇంకేం సర్టిఫికేట్లు చూపాలి?' అని ఎంజెల్ ప్రశ్నించడం ఆ అమానుష దాడికి ముందు అతను చేసిన ఆఖరి నిరసన. ఈ దాడి అనంతరం ఎంజెల్ తీవ్ర గాయాలతో దాదాపు 16 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు ఆసుపత్రిలో కన్నుమూశాడు. అయితే ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కేటీఆర్ కేంద్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. వైవిధ్యంలో ఏకత్వం కలిగిన భారతదేశం ఇలాంటి ఎంపిక చేసిన విద్వేషాలను భరించలేదని, ఇటువంటి విష సంస్కృతి దేశ మనుగడకే ప్రమాదమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జాత్యహంకారం ఏ రూపంలో ఉన్నా దానిపై కఠిన విధానాలు పాటించాలని, బాధితుడికి న్యాయం జరగడం విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఖండనలతో సరిపెట్టకుండా, జాత్యహంకార వ్యాఖ్యలు మరియు హింసకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం స్పష్టమైన, కఠినమైన చట్టాలను తీసుకురావాలని కేటీఆర్ కోరారు. ఇలాంటి ఘటనలు విడిగా జరిగేవి కావని, సమాజంలో ద్వేషం సాధారణీకరించబడుతుందనడానికి(ఔనీసపజ్గీ÷తిబఖ) ఇది ఒక హెచ్చరిక అని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఒక బీఎస్‌ఎఫ్ జవాను కుమారుడైన ఎంజెల్ చక్మ ఇలా జాత్యహంకారానికి బలికావడంపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేటీఆర్‌తో పాటు పలువురు జాతీయ నేతలు ఈ ఘటనను ఖండించారు. ఈ కేసులో ఇప్పటికే ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది.

## హిందూ జంటలు కనీసం ఇద్దరిని కనాలి

➢ మొదటి పేజి తరువాయి

ఆపవద్దని, కనీసం ఇద్దరినైనా కనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల జననాల రేటు ఆందోళనకర రీతిలో తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మైనారిటీ డామినేట్ ఏరియాలతో పోల్చి చూస్తే ఇతర ప్రాంతాల్లో జననాల రేటు తక్కువగా ఉన్నదని అన్నారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆయన.. మైనారిటీ డామినేటెడ్ ఏరియాల్లో జననాల నిష్పత్తి ఎక్కువగా ఉన్నదని అస్సాం సీఎం చెప్పారు. అదే సమయంలో హిందువుల్లో జననాల రేటు వేగంగా తగ్గిపోతోందని అన్నారు. అందుకే పిల్లలను కనడం ఒక్కరితో ఆపవద్దని హిందూ జంటలను కోరారు. కనీసం ఇద్దరినీ కనాలని, వీలైతే ముగ్గురిని కన్నా మంచిదేనని ఆయన వ్యాఖ్యానించారు. అదే సమయంలో మైనారిటీలు ఏడు, ఎనిమిది మంది పిల్లలను కనడం ఆపేయాలని సూచించారు.

## జుజ్జులరావుపేట మాజీ సర్పంచ్ ....

## మాజీ ఎంపీటీసీ కారు దిగి కాంగ్రెస్ బాట

- ఎన్నికలు ముగిసినా ఆగని చేరికల జోరు..
- హస్తం గూటికి 45 కుటుంబాలు..
- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిక..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

కూసుమంచి : పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినా బిఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. తాజాగా కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి ఆ పార్టీ ముఖ్య నేతలే గట్టి ఎదురుదెబ్బ ఇచ్చారు. మాజీ సర్పంచ్ పడిశాల గోపి, మాజీ ఎంపీటీసీ బారి నాగేశ్వరరావు తమ అనుచర వర్గంతో కలిసి గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ బాట పట్టారు. ప్రధాన నేతల మూకుమ్మడి వలస

కంచర్ల జీవన్ రెడ్డి నాయకత్వంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ కార్యదర్శి శ్రీరాముల రాము, మల్లెబోయిన వీరభద్రం, పడిశాల మహేష్ సహా దాదాపు 45 కుటుంబాలు బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. గ్రామంలో ఆ పార్టీకి వెన్నెముకగా ఉన్న నేతలే ఒక్కసారిగా పార్టీ వీడటంతో జుజ్జులరావుపేటలో బిఆర్ఎస్ ఖాళీ అయినట్లయ్యింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాక్షేమ పథకాలు, నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే తమను కాంగ్రెస్ వైపు నడిపించాయని ఈ సందర్భంగా పడిశాల గోపి, నాగేశ్వరరావు పేర్కొన్నారు. “ప్రజల పక్షాన నిలిచే నాయకత్వమే మాకు ముఖ్యం.. అందుకే కాంగ్రెస్‌లో చేరాం” అని వారు స్పష్టం చేశారు. గ్రామస్థాయిలో పట్టున్న నాయకులు హస్తం గూటికి చేరడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కొత్తగా చేరిన వారికి ఆహ్వానం పలికారు.

## శ్రీఆంజనేయస్వామిదేవాలయం భూమి అక్రమణపై విచారణ జరిపిన..కల్లూరు ఆర్డిఓ కార్యాలయం సిబ్బంది..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 తల్లాడ (అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మ%శీ%డలం, అంజనాపురం రేజర్ల గ్రామ సమీపంలోని కొలువై ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం శివాలయము ప్రాంగణంలోని భూమి అక్రమణపై కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు విచారణ చేపట్టారు ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలోని భూమి లో నిర్మించిన గుడి నిర్మాణాలు మాకే చెందుతాయని అదే గ్రామానికి చెందిన నందిగామ శ్రావణి కుటుంబ సభ్యులు దేవాలయ ప్రాంగణంలోని గేట్లకు తాళాలు వేసి నిరసన తెలిపారు రేజర్ల గ్రామపంచాయతీలోని సర్వే నంబర్ 129/అ 27,1/2 27 కుంటల వారసత్వం భూమిలో గోసు వెంకయ్య కూతురికి పసుపు కుంకుమ కింద స్థలం కేటాయించారు ప్రస్తుత ఆ దేవాలయ నిర్మాణ భూమి సాగు చేస్తున్న క్రమంలో అంజీనేయ స్వామి విగ్రహం లభించడంతో ఆ ప్రాంతంలో .1998 సంవత్సరం నుండీ చిన్న పాక వేసి భక్తుల విరాలాళాతో గుడి ని నిర్మించారు శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవాలయ కమిటీ పేరుతో మా అనుమతి ప్రమేయం లేకుండా స్థానిక నాయకులు మమ్ములను గుడిలోకీ ప్రవేశించనియకుండా వేదిస్తూ అక్రమ కేసులు బాణాయిస్తూ దాడులు దౌర్జన్యాలకు దిగటంతో వారు కోర్టును ఆశ్రయించారు భూమి హక్కులు పై విచారణ జరిపించాలని కోర్టు రెవెన్యూ అధికారులను ఆదేశించడంతో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశానుసారం సీనియర్ అసిస్టెంట్ అభిరామ్, తల్లాడ రెవిన్యూ ఇన్స్పెక్టర్ కాజా మోహి యుద్దీన్, సర్వేయర్ స్వాతి,(జీ పి ఓ) గ్రామ పరిపాలన అధికారి ప్రమీల రెవిన్యూ సిబ్బంది విచారణ జరిపారు ఇరువర్గాల వాంగ్మూలం స్వీకరించి జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులకు అందిస్తామని తెలిపారు విచారణలో బాదిత కుటుంబ సభ్యులు నందిగామ శ్రావణి, జయమ్మ, రుక్మిణి, అరుణ శ్రీ లక్ష్మి, భద్రమ్మ, నగేష్ గ్రామస్తులు కొమ్మినేని ప్రభాకర్, రావు విద్యాసాగర్, కృష్ణ రావు, రాము, రామదాసు, రాంబాబు, నరసింహారావు, నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు ,

### భద్రాద్రి ఆలయ మాస్టర్ ప్లాన్ పై దేవాదాయ శాఖ

# కమిషనర్ హరీష్ ఐఏఎస్ తో సమీక్షించిన మంత్రి తుమ్మల..

- జూలై 23 2027 నుండి ప్రారంభం కానున్న పుష్కర ఏర్పాట్లపై సమీక్ష ..
- భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ ఆగమ శాస్త్రం ప్రకారం జరగాలి..
- దశల వారీగా మూడు ఏళ్లలో విస్తరణ పనులు పూర్తి చేయాలి..
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన..
- కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లు..
- దేవాదాయ శాఖ కమీషనర్ కు మంత్రి తుమ్మల దిశానిర్దేశం..





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. మార్చి 2026 లో శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షించారు. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు ముఖ్యమంత్రి ఆదేశాలతో రూ. 34 కోట్లు విడుదల చేయడం తో భూ సేకరణ పూర్తి చేయడం జరిగింది. ఆలయం విస్తరణ పనులు కోసం భూ సేకరణ పూర్తవడంతో ఆలయం మాడ వీధుల విస్తరణ పనులు, ప్రాకార నిర్మాణాలు చేపట్టాలని,ఆగమ శాస్త్రం ప్రకారం ఆర్కిటెక్ట్ ఇచ్చిన డిజైన్లు (మాస్టర్ ప్లాన్) ముఖ్య మంత్రి ఆమోదం తో ఫైనల్ చేసి పనులు మొదలు పెట్టాలని మంత్రి తుమ్మల సూచించారు. దీంతో దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.


భద్రాచలం రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్మాణం చేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. బుధవారం నాడు హైదరాబాద్ సచివాలయం లో దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ తో ఆలయ విస్తరణ పనులు పై మంత్రి తుమ్మల చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం 1664 లో భక్త రామదాసు నిర్మాణం చేశారు. పెరుగుతున్న భక్తుల సౌకర్యం కోసం ఆలయం విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. రామాలయం మాడ వీధుల విస్తరణ పనులు దశల వారీగా మూడు ఏళ్ళలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

### నమూనాలు సిద్ధం...

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించేలా మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి.

### గోదావరి పుష్కరాలు కుంభ మేళా మాదిరి ఏర్పాట్లు:

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమీషనర్ తో చర్చించారు. పుష్కర ఏర్పాట్లపై అన్నీ శాఖలతో సన్నాహక సమావేశం నిర్వహించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. కుంభమేళా తరహాలో భద్రాచలం లో పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం రామాలయం దర్శనానికి మరియు గోదావరి నదిలో పుష్కర స్నానానికి లక్షలాది మంది భక్తులు వస్తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నానాల ఘాట్లు ఏర్పాటు చేయాలని వసతి కేంద్రాలు, మెడికల్ క్యాంప్ లు శానిటేషన్, తాగునీరు, రవాణా సౌకర్యాలు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని పుష్కరాల ఏర్పాట్లు చేయాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.2003 లో 2015 లో గోదావరి పుష్కరాలు సమయంలో మంత్రిగా ఉన్న తుమ్మల అప్పటి అనుభవాలను గుర్తు చేసారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలు పై ఎండోమెంట్ కమీషనర్ కు మంత్రి తుమ్మల తన అనుభవాలు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణ ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ఉండాలని కోట్లాది మంది భక్తులు మెచ్చేలా పుష్కరాల ఏర్పాట్లు చేయాలని ఎండోమెంట్ కమీషనర్ హరీష్ కు మంత్రి తుమ్మల ప్రభుత్వ విధానం వివరించారు.



## ఇంటికె మరణ ధృవీకరణ పత్రం నూతన కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ సతీష్



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 31(అక్షరం న్యూస్)

చనిపోయిన వారింటికే మరణ ధ్రువీకరణ పత్రం అందించేందుకు కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించిన నూతన సర్పంచ్ సతీష్ కనికి రెడ్డి ఇటీవలి కాలంలో మృతిచెందిన ముద్దసాని రాజయ్య మరియు చెట్ల ఆలోజి తల్లి సాయమ్మ మరియు రామినేని రాయమల్లమ్మ మృతుల కుటుంబ సభ్యులకు స్వయంగా ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులకు మరణ ధృవీకరణ పత్రాలు అందజేశారుఈ సందర్భంగా సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ మాట్లాడుతూగ్రామాలలో ఎవరు చనిపోయిన మూడు నాలుగు రోజులలోనే మరణ ధ్రువీకరణ పత్రాలు మృతుల కుటుంబాలకు అందే విధంగా స్వయంగా మేమే వచ్చి అందజేయడం జరుగుతుందని ఇలాంటి ఇబ్బందులు కలవకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం చుట్టూ తిరగకుండా వెంటనే ధ్రువీకరణ పత్రం అందించడం జరుగుతుందని అన్నారుచనిపోయిన కుటుంబాలు గ్రామ పంచాయతీ చుట్టూ తిరగకుండా మా ఇంటికే వచ్చి ఇవ్వడం చాలా మంచి విషయమని గతంలో కొన్ని కుటుంబాలు మరణ ధ్రువీకరణ పత్రాలు తీసుకోక సర్టిఫికెట్ అవసరం ఉన్నపుడు గ్రామపంచాయతీ వద్దకు వెళ్తే గడవుతీరాక ఇప్పుడు తమ పరిధిలో లేదని మళ్ళీ నోటరీ ద్వార అప్లై చేసి ఆర్డీవో నుండి తీసుకున్నామని ఇప్పుడు ఒక్క రూపాయి ఖర్చులేకుండా సర్పంచ్ స్వయంగా వచ్చి ఇవ్వడం సంతోషమని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు చింతం తిరుపతి, అప్పని తిరుపతి, రాపెల్లి రాజయ్య మరియు పాలకవర్గం మరియు గోపతి ప్రవీణ్ ,ముద్దసాని కుమారస్వామి,క్రాంతి,చేరాలు, బోడకుంట బాలరాజు, పోలోజు రమేష్,కుమార్ మృతుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు...

- బొకేలు, శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 31/ అక్షరం న్యూస్ –:

జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమృద్ధి తీసుకురావాలని, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని, సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

# సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎమ్మెల్యే కూనంనేని





భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 31/ అక్షరం న్యూస్ – : కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, సుఖసంతోషాలు, ఆరోగ్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. గత సంవత్సరంలో ప్రజల సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేయనున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్మికులు, రైతులు, యువత, మహిళలు అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ముందుకు వెళతానని, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ధ్యేయమని అన్నారు. ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. నూతన సంవత్సరం ఆశలు, అవకాశాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలందిస్తానని ఎమ్మెల్యే కూనంనేని స్పష్టం చేశారు.జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి శాంతి, ఆరోగ్యం, సుఖసంతోషాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదల హక్కుల పరిరక్షణకు పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతుల్యంగా అమలయ్యేలా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలతో ముందుకు సాగే సంవత్సరం కావాలని కోరారు. ప్రజల మద్దతుతో సిపిఐ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని సాబీర్ పాషా స్పష్టం చేశారు.

### ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) 2026

## వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వసంత్ పాటిల్






భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 31 / అక్షరం న్యూస్ –:

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు). భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 వాల్ కేలండర్ ను బుధవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. గత నాలుగు సంవత్సరాలనుండి ఐలు కోర్టు కేలండర్ తీసుకురావటం అభినందనీయమని అయన అన్నారు. ఈ సందర్భంగా ఐలు కోర్టు పాకెట్ కేలండర్ ను కూడా జిల్లా జడ్జి గారి చేతుల మీదుగా విడుదల చేశారు. కేలండర్ ఆవిష్కరణ అనంతరం ఐలు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కిరణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, రెండవ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ రవి కుమార్ ,మణుగూరు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సూరెడ్డి, బార్ కౌన్సిల్ ఐలు అభ్యర్థి మందడపు శ్రీనివాస రావు కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవ రావు, ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, ఐలు జిల్లా అధ్యక్షులు యమ్.వీ. ప్రసాద రావు ,ఐలు రాష్ట్ర కార్యదర్శి పొనుగోటి కిషన్ రావు ,కటికం పుల్లయ్య మీసాల వెంకటేశ్వర్లు, ఐలు మహిళా వింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద జి.కే.అన్నపూర్ణ కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్సులు రావిలాల రామా రావు ,కిలారు పురుషోత్తం రావు, కోర్టు కమిటీ నాయకులు దుంద్రు రమేష్ నంబూరి రామకృష్ణ దూదిపాల రవి కుమార్ తెల్లబోయిన రమేష్ ఉప్పు అరుణ్ పగిడిపల్లి రవి దేశబోయిన రాజేందర్ అభిషేక్ కోర్సా పాపా రావు మణుగూరు కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్సులు పోశం భాస్కర్, రామ్మోహన్ భద్రాచం కోర్టు కమిటీ అధ్యక్షుడు బండారు అరుణ్ చంద్ పాల్గొన్నారు.







### విశ్వ భారతి విద్యాసంస్థలను సందర్శించిన

# శ్రీ శ్రీ దేవనాథ రామానుజన్ జీయర్ స్వామి

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ధనుర్మాస ధర్మ ప్రచార వారోత్సవాల సందర్భంగా శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజరుల వారు విశ్వ భారతి పాఠశాలకు వచ్చి విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ధర్మ ప్రచార విషయమై సంప్రదాయ పద్ధతులపైసూచనలు చేశారు చిన్నప్పుటి నుండే సాంప్రదాయ పద్ధతిలో ఉండాలని, రేపటి తరానికి ఉపయోగపడే విధంగా ఎదగాలని సూచించారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతి ప్రధానం చేశారు.నూతన సంవత్సరం ప్రారంభ సందర్భంగా ఈరోజు విశ్వ భారతి పాఠశాలలో దేవనాథ స్వామి వారు విశ్వభారతి విద్యాసంస్థల నూతన సంవత్సర






క్యాలెండరను ఆవిష్కరించారుఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రజ్ఞ రాష్ట్ర కోఆర్డినేటర్ యాదగిరి శేఖర్ రావుస్థానిక ఎన్టిపిసి వికాస తరంగిణి ప్రతినిధులు సత్యనారాయణ రావు శ్రీపతిరావు సుకన్య శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యం గురించి, భారత దేశంలో ఉన్న ధర్మ ప్రచారం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ చిన్నప్పటినుండే క్రమశిక్షణతో ఎదగాలని సత్రవర్తన కలిగి ఉండాలని అదే మనల్ని రక్షిస్తుందని .ఉన్నత స్థాయికి తీసుకొస్తుందని తెలిపారు.

## మరుగు దొడ్ల పనుల నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్



మద్నూర్ / డిసెంబర్ 31 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ పాత బస్టాండ్ వద్దా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి పనులను ప్రారంభించడం జరిగింది. బుధవారం రోజున బ్యాంకు పక్కకు గల ఖాళీ స్థలంలో మరుగు దొడ్ల పనులు స్థానిక ఎంపీడీఓ రాణి ఆధ్వర్యంలో మోగ్గ వేశారు. ఎస్బి ఎం నిధుల ద్వారా మంజూరు చేసిన నిధుల ద్వారా మరుగుదొడ్ల పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పాత బస్టాండ్ వద్దా అధిక ప్రయాణికులు ఎల్లప్పుడు ఉండటం జరుగుతుంది. ప్రయాణికులకు, సోమవారం రోజున గ్రామ స్వంత ఉన్నప్పుడు ప్రజలకు మరుగుదొడ్ల లేక ప్రజలు అనేక అవస్థలు, ఇబ్బందులు పడ్డారు. ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడు కానీ సర్పంచులు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టలేరు. నూతన సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి రాద్దిగా ఉండే పాత బస్టాండ్ వద్దా ప్రజలకు, ప్రయాణికులకు సౌకర్యం కలుగే విధంగా మరుగుదొడ్లు మోగ్గ నిర్మాణం కొరకు మోగ్గ వేయడం తో గ్రామస్తులు, విద్యా వేత్తలు, యువత సర్పంచ్ యొక్క అభివృద్ధి పనులకు హర్షం వ్యక్తం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రాణి, సర్పంచ్ ఉష సంతోష్ మేస్త్రి, పార్టీ మండల అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్, ఏపీయం పద్మ, జావీద్ పటేల్ , గ్రామస్తులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి సర్పంచ్ సతీష్



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 31(అక్షరం న్యూస్)

గ్రామ అభివృద్ధికి అందరు కష్టపడి పని చేయాలని అభివృద్ధికి సహకరించాలని ఓదెల సర్పంచ్ కనక రెడ్డి సతీష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ లో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు గ్రామం లోని అంగన్వాడీ లు ఆశా వర్కర్లు ఏఎన్ఎం మరియు మహిళా సమాఖ్య వివో ల కు గ్రామానికి సంబంధించిన గ్రామ ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన బిపి మరియు షుగర్ ఇతర ఆరోగ్య సమస్యలు ఏమి ఉన్న ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ కి తెలియజేస్తూ గ్రామ సర్పంచుకు అధికారులకు కూడా తెలియ జేయాలి అని ప్రజలకు గర్భిణీ స్త్రీలకు నిత్యం అందుబాటులో ఉండాలని వ్యాక్సినేషన్ లు పోలియో చుక్కలు క్రమం తప్పకుండా వేయాలని అన్నారు.అలాగే మహిళా సమాఖ్య సంఘాల గ్రూప్ మహిళకు స్త్రీ నిధి మరియు పావలా వడ్డీ రుణాల గురించి వివరిస్తూ స్వచ్ఛ పర్యవేక్షణ తడిచేత్త పొడిచేత్త గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని అలాగే అంగన్వాడీ టీచర్ లు కూడా పిల్లల ఆరోగ్యం మరియు చదువు గురించి కూడా శ్రద్ధ చూపాలి అని అన్నారు.అలాగే ఒక ప్రణాళిక ప్రకారం గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. . ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్రారెడ్డి మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయం కొరకు వినతి



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 31(అక్షరం న్యూస్)

ఓదెల మండలం జీలకుంట గ్రామానికి గ్రంథాలయ శాఖ మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు వేణు బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ యువత, విద్యార్థులకు చదువులో మరింత ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో గ్రంథాలయ సౌకర్యం ఎంతో అవసరమని వివరించారు. ఈ విజ్ఞప్తికి చైర్మన్ అన్నయ్య గౌడ్ సానుకూలంగా స్పందించారని త్వరలో జీలకుంట గ్రామానికి గ్రంథాలయ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ నిర్ణయం గ్రామ భవిష్యత్తుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంఘాలది 'కపట నాటకం'.. సర్కార్‌ది 'స్నేహ హస్తం'!

- పదేళ్లు నిద్రపోయిన సంఘాలే.. నేడు మొసలి కన్నీరు కారుస్తున్నాయి -
- ఆ ఆందోళనల వెనుక ఉన్నది జర్నలిస్టుల సంక్షేమం కాదు.. స్వార్థ రాజకీయమే .
- రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది జర్నలిస్టు ఫ్రెండ్లీ విధానం.
- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్పష్టీకరణ.
- కమిషనర్‌తో భేటీలో సమస్యల పరిష్కారంపై హామీ.



హైదరాబాద్ / డిసెంబర్ 31 / అక్షరం న్యూస్ - : "ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అక్రిడిటేషన్ రగడకు కారణం ప్రభుత్వం కాదు.. దశాబ్దాలుగా వ్యవస్థను శాసిస్తున్న కొన్ని యూనియన్ల స్వార్థమే. గత బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా పెదవి విప్పని, పాదం కదపని నాయకులు.. ఇప్పుడు చేస్తున్న ధర్నాలు కేవలం 'కపట నాటకాలు' మాత్రమే. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం జర్నలిస్టుల పట్ల అత్యంత సానుకూలంగా ఉంది" అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్పష్టం చేసింది. మంగళవారం సమాచార శాఖ కమిషనర్‌ను కలిసిన అనంతరం టి.ఎస్.జే.యు. నాయకులు మాట్లాడుతూ ,సంఘాల మోసాన్ని నమ్మొద్దు: "గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టు నిధులు పక్కదారి పడుతున్నా, ఇన్సూరెన్స్ ఆగిపోయినా చోద్యం చూసిన కొన్ని సంఘాలు.. ఇప్పుడు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వంపై బురద చల్లుతున్నాయి. జీవో రూపకల్పనలో లోపాలకు కారణం ఆ సంఘాల తప్పుడు సలహాలే. ఇప్పుడు జర్నలిస్టులు తిరగబడేసరికి.. ప్లేట్ ఫిరాయించి ఆందోళనల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నాయి. జర్నలిస్టులు ఈ మోసాన్ని గమనించాలి" అని టి.ఎస్.జే.యు. హెచ్చరించిందిప్రభుత్వం సానుకూలం – కమిషనర్ భరోసా: "జర్నలిస్టుల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందన చాలా సానుకూలంగా ఉంది. అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం చేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు" అని తెలిపారు.

### చర్చల్లోని ముఖ్యాంశాలు - విజయాలు:

ఇన్సూరెన్స్ పక్కా: జర్నలిస్టుల కుటుంబాలకు రక్షణగా నిలిచే 'గ్రూప్ ఇన్సూరెన్స్' పథకాన్ని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, త్వరలోనే దీనిపై నిర్ణయం వెలువడుతుందని తెలిపారు.డెస్క్ జర్నలిస్టులకు గుర్తింపు: క్షేత్రస్థాయి జర్నలిస్టులతో సమానంగా డెస్క్ జర్నలిస్టులకు కూడా ప్రభుత్వ పథకాలు, అక్రిడిటేషన్ వర్తింపజేసేలా జీవోలో మార్పులు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.చిన్న పత్రికలకు న్యాయం: గతంలో మాదిరిగా కాకుండా, చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ ప్రక్రియను సరళతరం చేసి, వాటికి అండగా ఉంటామని ప్రభుత్వం చెప్పినట్లు వెల్లడించారు.ప్రజా ప్రభుత్వంపై నమ్మకం ఉంది: కొన్ని సంఘాలు చేస్తున్న విష ప్రచారాన్ని నమ్మవద్దని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టుల పక్షపాతని.. త్వరలోనే అన్ని సమస్యలకు సానుకూల పరిష్కారం లభిస్తుందని టి.ఎస్.జే.యు. ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో టి.ఎస్.జే.యు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని , ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల, ఆర్గ నైజింగ్ సెక్రటరీ క్రాంతి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుత విధినిర్వహణతో

# డిపిఓ గా ఆశాలత ప్రజల మన్ననలు పొందారు..





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఉద్యోగ జీవితం ముగిసినా, అందించిన సేవాభావం చిరస్థాయిగా నిలుస్తుంది..
- ఖమ్మం డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో డిపిఓ ఆశాలత ను ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)
పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలో

గత 31 సంవత్సరాలుగా డిపిఓ ఆశాలత వివిధ హోదాలలో పనిచేస్తూ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఎన్ఎస్పీ క్యాంప్‌లోని డి.పి.ఆర్.సి. మీటింగ్ హాల్‌లో ఉద్యోగ విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆత్మీయాభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి డిపిఓ దంపతులు ఆశాలత కమల్ రాజ్ లను జిల్లా కలెక్టర్ పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో ఆశాలత చూపిన నిబద్ధత, క్రమశిక్షణ ఇతర అధికారులకు ఆదర్శప్రాయమని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీల బలోపేతం, ప్రజలకు మెరుగైన సేవలతో ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. ఉద్యోగ జీవితం అంతటా అంకితభావంతో పనిచేస్తూ శాఖకు మంచి పేరు తెచ్చారని, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని గుర్తుచేశారు.విధినిర్వహణలో నిరంతరం తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యుల సహకారం కూడా ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆశాలత కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందభరితమైన భావి జీవితాన్ని గడపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, హౌసింగ్ పిడి బి. శ్రీనివాస్, వెంకటపతిరాజు, రాజేంద్ర ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారులు రాంబాబు, విజయలక్ష్మి, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5,6,7 తేదీలలో వరంగల్ లో జరిగే పిడిఎస్యు రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయండి

**కాకతీయ జూనియర్ కాలేజ్ వద్ద మహాసభల పోస్టర్ ఆవిష్కరణ.**



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యూ ) రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7 తేదీలలో వరంగల్ లో నిర్వహిస్తున్న సందర్భంగాగోదావరిఖని లోని కాకతీయ జూనియర్ కాలేజీ వద్ద పిడిఎస్యు రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా నాయకుడు అవినాష్ మాట్లాడుతూ పి డి ఎస్ యూ విద్యార్థి సమస్యల పరిష్కారం కై పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో 1972లో ఉస్మానియా యూనివర్సిటీ లో జార్జిరెడ్డి నాయకత్వంలో పిడిఎస్ యూ ఆవిర్భావం జరిగిందని, నాటి నుండి నేటి వరకు విద్యార్థి హక్కుల కోసం, సామజిక, రాజకీయ పరిణామాలు పై అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. అనేక నిర్బంధాలు, అరెస్టులు,చిత్రహింసలను ఎదుర్కొని మొక్కవోణీ దైర్యంతో బలమైన సంస్థగా దేశవ్యాప్తంగా నిర్మాణం చెందిందని అన్నారు. జేసీఎస్ ప్రసాద్, శ్రీహరి, రంగవల్లి, కోలా శంకర్, మారోజు వీరన్న, చాంద్ పాషా లాంటి అనేక మందిని రాజ్యం, కిరాయి గుండాల చే హత్య చేయబడిన పిడిఎస్ యూ నిర్మాణం ఆగలేదన్నారు. 50 ఏండ్ల పిడిఎస్ యూ ఉద్యమ ప్రస్థానంలో అనేక విజయాలను సాధించిందన్నారు. గత ఉద్యమాలను సమీక్షించుకోని భవిష్యత్ పోరాట కర్తవ్యలను రూపొదించుకోవడానికి మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో విద్యార్థులు డి సాయిరాం, ఎస్.కె గుఫ్రాన్, రామ్ చరణ్, రక్షాబంధన్, గణేష్, కె సాయి వికాస్, కార్తికేయ, అర్జున్, శివ చరణ్, సిద్దార్థ, పృథ్వీరాజ్, కృష్ణ చైతన్య, అరవింద్, విగ్నేష్, శివప్రసాద్.తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచాలి...

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రభుత్వ పాఠశాలల్లో నమోదులు పెరగాలి..
- పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్/కల్లూరు డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ విద్యపై ప్రజల్లో నమ్మకం పెంచాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండలం పేరువంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాల కలియతిరిగి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గతంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేదని, ఇప్పుడు తగ్గుదల వచ్చిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడంపై ప్రశ్నించారు. విద్యార్థుల నమోదు, పాఠశాల అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలని మండల విద్యాశాఖాధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లను పాఠశాల ను సందర్శిస్తూ, పాఠశాల అభివృద్ధి కి చర్యలు చెప్పట్టాలని తెలిపారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రహరీ గోడ, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, రెండు నెలల్లో తిరిగి పాఠశాల సందర్శిస్తానని, అన్ని పనులు పూర్తి అవ్వాలని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పిఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, కల్లూరు మండల విద్యాధికారిణి నివేదిత, తహసీల్దార్ సాంబ శివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

## నూతన ఏడాదిని స్వాగతిస్తూ..

## అనాధలకు అండగా నిలిచిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..

- అన్నం ఫౌండేషన్ ఆశ్రమంలో రగ్గుల పంపిణీ
- ఎంపీ తరపున అనాధలకు అందజేసిన..
- సీనియర్ న్యాయవాది స్వామి రమేష్




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

ఖమ్మం: నూతన సంవత్సరం – 2026 ఆగమనాన్ని ఆహ్వానిస్తూ.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం పలువురు అనాధలకు, మతిస్థిమితం లేని వారికి ఈ చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని.. రగ్గులు వితరణ చేసి తన సేవా తత్పరతను చాటుకున్నారు. ఈ మేరకు నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారికి రగ్గులు, కంబళ్లు పంపించారు. వీటిని సీనియర్ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా.. అన్నం ఫౌండేషన్ నిర్వాహకులు అన్నం శ్రీనివాసరావు స్పందిస్తూ..అనాధల దీనస్థితిని చూసి చలించి ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.. రగ్గులు అందించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు.....





- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు..
- కల్లూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి.

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/కల్లూరు/ డిసెంబర్ /31 (అక్షరం న్యూస్)

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చేపడుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 2 కోట్లతో నారాయణపురం నుండి పేరువంచ వరకు బిటి రోడ్డు, రూ. 4 కోట్లతో నారాయణపురం నుండి కొర్లగూడెం ఆర్ అండ్ బి రోడ్ నుండి రామకృష్ణపురం వరకు బిటి రోడ్డు, రూ. 7 కోట్లతో పేరువంచ నుండి కుప్పనకుంట్ల వరకు బిటి రోడ్డు, రూ. 2 కోట్లతో కొత్త నారాయణపురం నుండి ఎన్ఎస్పీ కెనాల్ లిఫ్ట్ వరకు నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎటువంటి వెనుకడుగు వేయకుండా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో వందకు వంద శాతం ప్రతి గ్రామానికి అవసరమైన రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన చేస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తున్నదని, పేదలకు సన్న బియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుతో పాటు పాత రేషన్ కార్డులో పేర్లను చేర్చడం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వచ్చిన మొదటి 9 నెలల్లోనే 21 వేల కోట్ల రూపాయలు 25 లక్షల రైతన్నలకు చెందిన రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు ఇస్తూ, ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులు కట్టిన ఇంటి లెవెల్ ననుసరించి చెల్లింపులు చేస్తున్నామని అన్నారు. వచ్చే ఏప్రిల్ నుండి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, మండల తహసీల్దార్ సాంబ శివుడు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఐఎన్టీయూసీని

## దూషిస్తూ అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదు...ఐఎన్టియుసి నాయకులు.




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 31/ అక్షరం న్యూస్ –

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో గుర్తింపు సంఘాంగా ఏఐటీయూసీ ఎన్నికైన తర్వాత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఐఎన్టీయూసీని దూషిస్తూ అర్థంలేని ఆరోపణలు చేయడం సరైనది కాదని కొత్తగూడెం రీజినల్ ఐఎన్టియుసి నాయకులు తెలియజేశారు. కొత్తగూడెం ఐ ఎన్ టి సి యూనియన్ సెంట్రల్ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రీజినల్ ఐఎన్టియుసి నాయకులు మాట్లాడుతూ .. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఇప్పటికి రెండు సంవత్సరాలు గడుస్తున్న, కార్మికుల సమస్యలు మరియు ఎన్నికల హామీలు నెరవేర్చకుండా ఐఎన్టీయూసీ మరియు కాంగ్రెస్ ప్రభుత్వం పై కొందరు అక్కసుతో విమర్శలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.

ఎన్నికలు జరిగిన వెంటనే ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ మరియు రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ శ్రీ %దీ%. జనక్ ప్రసాద్ నేతృత్వంలో 640 పైచిలుకుల కారుణ్య ఉద్యోగాలు నియామకాలు ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీకే దక్కుతుందని వారు తెలియజేశారు. మూడు నెలలకు ఒకసారి డైరెక్టర్ స్థాయి సింగరేణి భవన్ లో జరిగే స్ట్రక్చర్ మీటింగ్లో పాల్గొనకుండా సమావేశాలను బహిష్కరించి కార్మిక సమస్యలపై సంక్షేమంపై చర్చించకుండా కార్మికులకు ఉద్యోగులకు అన్యాయం చేస్తున్న ఏ ఐ టీ యు సి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు బట్టి విక్రమార్క శ్రీధర్ బాబు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో చర్చించి 35 నుండి 40 సంవత్సరాల కు వయోపరిమితి పెంపు కాంట్రాక్ట్ కార్మికుల బోనస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కోటి రూపాయల ప్రమాద బీమా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు. అలాగే గత పదేళ్లుగా సింగరేణి దోచుకున్న బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం అధ్యక్షురాలిని ఆ పార్టీ బహిష్కరిస్తే ఇంకో బాధ్యతలేని సంఘం ఆ సంఘానికి గౌరవ అధ్యక్షురాలుగా పెట్టుకుందని ఎద్దేవ చేశారు. కార్మికుల పట్ల వారి చిత్తశుద్ధి ఏమిటో స్పష్టంగా చూపిస్తున్నాయని విమర్శించారు కార్మికులకు అసలు సమస్యలను పక్కనపెట్టి అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవడం వారి ద్వంద వైఖరిని నిదర్శనం అని పేర్కొన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం అబద్ధమని కార్మిక సంస్థలపై పోరాడి సాధించే సత్త ఐఎన్టియుసి కి ఉందని కార్మిక సంఘం గానే కార్మికుల హక్కుల కొరకు ఐఎన్టియుసినే పోరాడుతుందని తెలియజేశారు. శ్రీ జనక్ ప్రసాద్ గారి నాయకత్వంలో కార్మికుల శ్రేయస్సు కొరకు ఐఎన్టియుసి పనిచేస్తుందని భవిష్యత్తులో కార్మిక సంక్షేమాలు సమస్యలు హక్కులను సాధించడానికై ఐఎన్టీయూసీ అవిశ్రాంత పోరాటం చేస్తుందన్నారు కార్మికుల సంక్షేమం ఐఎన్టియుసి తోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజ, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబరావు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ లలితా లక్ష్మి, సెంట్రల్ మెంబర్లు చిన్నీ, బోడుగు రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, రాజేశ్వరావు, మరియు ఐఎన్టీయూసీ మల్లారపు కొమరయ్య, మల్లికార్జున్, సీతారాం, నాయకులు పాల్గొన్నారు .

## రామగుండం ఎమ్మెల్యే ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర స్వర్ణకార సంఘం నాయకులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్వర్ణకారుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా గొంతెత్తిన రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ని మణికొండలోని వారి నివాసంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ప్రపంచీకరణ, కార్పొరేటీకరణ ప్రభావంతో వృత్తులు కోల్పోయి ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న విశ్వబ్రాహ్మణుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినందుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవ చారి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని విశ్వకర్మలను ఆదుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, తాను చిన్ననాటి నుంచి విశ్వకర్మ కుటుంబాలతో కలిసి పెరిగానని, వారి కష్టాలు తనకు దగ్గరగా తెలుసని తెలిపారు. ఒకప్పుడు వెలుగొందిన విశ్వబ్రాహ్మణ జాతి నేడు కార్పొరేటీకరణతో సంక్షోభంలోకి వెళ్లిందన్న ఆవేదనతోనే అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించానని అన్నారు. సభానంతరం ముఖ్యమంత్రిగారితో మాట్లాడగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వింజమూరి రాఘవ చారి, ప్రధాన కార్యదర్శి చెవురి వెంకటస్వామి, కార్యదర్శి సతీష్ చారి, సలహాదారులు గౌరోజు రత్నమాచారీ,సహాయక కార్యదర్శులు కొక్కొండ రమేశ్ బాబు, గుగ్గిళ్ల రవీంద్రాచారీ, సుంకోజు పోతులూరి చారీ, వింజమూరి వెంకటాచారీ తదితరులు పాల్గొన్నారు.

## కటికి మోహన్ రావుకు నివాళులర్పిస్తున్న.. కుమారులు సర్పంచ్ కటికి కిరణ్, సీతారామయ్య

- కటికి మోహన్ రావు కు ఘనంగా నివాళులు అర్పించిన కుమారులు , కుటుంబ సభ్యులు. .



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ డిసెంబర్/ 31 (అక్షరం న్యూస్ )

తల్లాడ మండలంలోని మల్లారం గ్రామంలో కీర్తిశేషులు కటికి మోహన్ రావు వర్ధంతి వేడుకలను కుమారులు మల్లారం గ్రామపంచాయతీ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, సీతారామయ్య కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. కీర్తిశేషులు

కటికి మోహన్ రావు చిన్ననాటి నుంచి, కాలేజీ స్థాయిలోనే నాయకుడిగా ఉండి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా నీటి సంఘం సంఘం అధ్యక్షుడిగా ఎన్ఎస్పి కాలువల ఆధునికరణ పనులు నిస్వార్థంగా నాణ్యత పరిణామాలతో పనులు నిర్వహించి రైతులకు సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తు చేస్తూ వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం స్వీట్లు పంపిణీ చేసిన కూతురు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శ్రీ సీతారామ సేవా సమితి ఆధ్వర్యంలో చల్లా రాజిరెడ్డి జ్ఞాపకార్థంగా వారి కూతురు బిల్లా శ్రీదేవి మున్సిపల్ కార్మికులకు పీకె రామయ్య క్యాంపు కార్మిక కుటుంబలకూ 2026సంవంత్సరం అందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటు స్వీట్లు పంచిపెట్టారు. బుధవారం క్యాంప్ లోని వివిధ కార్మికులకు పేద ప్రజలకు ఆమె స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోలివాడ చంద్రకళ బిల్లా శ్రీదేవి కంది సుజాత కొండు రమాదేవి సౌజన్య సింధు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ చిరాలు పంపిణి చేసిన సర్పంచ్ యునుస్ పటేల్



మద్నూర్ / డిసెంబర్ 31 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

డోంగ్లీ మండలం ఎనబురా గ్రామంలో ఇందిరమ్మ చిరాలు గ్రామ సర్పంచ్ యునుస్ పటేల్ పంపిణి చేశారు. బుధవారం రోజున గ్రామంలో గ్రూప్ సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణి చేస్తున్న నాణ్యమైన చిరాలు గ్రూప్ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ యునుస్ పటేల్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్ద పీఠ వేయడం తో పాటు మహిళ సాధరికత కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల గ్రూప్ సభ్యులకు నూతన సంక్షేమ పథకాలు అమలు చేసి వారికి లబ్ధిచేకూర్చుడం జరుగుతుందని తెలిపారు. ఎనబురా గ్రామ అభివ ృద్ధి కొరకు ప్రజల సౌకర్యం, కొరకు 24 గంటల పాటు అందుబాటులో ఉండి గ్రామ పంచాయతీ ద్వారా సేవాలు అందిస్తానని తెలిపారు జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు సహాకారం తో గ్రామ అభివ ృద్ధి కోసం నిధులు మంజూరు చేసుకొని గ్రామ ప్రజలకు సదుపాయాలు, సౌకర్యాలు కల్పించి గ్రామ అభివ ృద్ధి కోసం పాటు పడటం జరుగుతుందని తెలిపారు. అన్ని వర్గాల వారి సహాకారం తో ఎనబురా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ యునుస్ పటేల్, పంచాయతీ సెక్రెటరీ సురేష్ , అఫ్సర్, నూహు పటేల్, గాని ఖురేషి, మన్ను పటేల్, మహిళ సభ్యులు పాల్గొన్నారు.

## నిమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలకు 25 బెంచీలు విరాళంగా అందజేత

**విద్యార్థుల ఇబ్బందులకు దాస్ సేవా సమితి స్పందన**



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 31 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు కూర్చునేందుకు సరైన బెంచీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల ఉపాధ్యాయులు దాస్ సేవా సమితిని ఆశ్రయించారు. ఉపాధ్యాయుల విన్నపానికి స్పందించిన దాస్ సేవా సమితి స్వఛరేద సంస్థ, డిల్లీ పబ్లిక్ స్కూల్ %డ% పల్లవి స్కూల్స్ సీఈవో మల్కా యశస్వి గారి సహకారంతో పాఠశాల విద్యార్థులకు అవసరమైన బెంచీలను అందజేశారు. ఈ సందఠరేగా సుమారు రూ. 1 లక్ష 30 వేల విలువ గల 25 బెంచీలను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాస్ సేవా సమితి సభ్యులు అందజేశారు. ఈ చర్యతో విద్యార్థుల చదువుకు అనుకూల వాతావరణం ఏర్పడిందని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్ గారు, గ్రామస్తులు, దాస్ సేవా సమితి సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యాభివ ృద్ధికి స్వఛరేద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## ముందస్తుగా నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు




రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:

స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హిల్-పోర్ట్ హై స్కూల్, సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల్లో బుధవారం ముందస్తు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు అందరూ సాంప్రదాయ దుస్తులలో వచ్చి తమ ఆట పాటలు మరియు న ృత్యాల ద్వారా 2025 సంవత్సరంలో జరిగిన మధుర స్మ ృతులను తలచుకుంటూ, ఆ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ, 2026 నూతన ఆంగ్ల సంవత్సరమునకు స్వాగతం పలికారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:

భవన నిర్మాణం కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను గోదావరిఖని,అసిస్టెంట్ లేబర్ అధికారి మెరుగు శ్రీకాంత్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందఠరేగా మెరుగు శ్రీకాంత్ మాట్లాడుతూ .. కార్మికుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్మికులందరూ వినియోగించుకోవాలన్నారు. ఎస్.కె షరీఫ్, బైరి శంకర్, కుక్క మల్లేష్, గాదే సారయ్య, పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పది వేల రూపాయల జరిమానా

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 31: డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ కు జనగామ కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.సందీపా రూ.10 వేల జరిమానా విదిస్తు బుధవారం తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ డి. నరేష్ తెలిపారు. ఈ తీర్పుసందఠరేగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన కొలిపాక శ్రీనివాస్ ను బుధవారం కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ జరిమానా విధించారని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన వారికి రూ.10 వేల జరిమానా లేదా వారం రోజుల జైలు శిక్ష విధించడం జరుగుతుందని వివరించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని, వేడుకలను ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

## జి.ఎం కు ఆత్మీయ సన్మానం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 31 అక్షరం న్యూస్:

జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉద్యోగ విరమణ పొందిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి అలివేణి సుధాకర రావు లను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందఠరేగా జి.యం ఏ.పి.ఏ మాట్లాడుతూ నరేంద్ర సుధాకరరావు సింగరేణి సంస్థలో 40 సంవత్సరాల 2 నెలల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హెూదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. రామగుండం-3 ఏరియా జీవిత కాలం పెరగడానికి వారు చేసిన క ృషి ఎనలేదని, ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన ఆర్.జి-3 జి.యం మాట్లాడుతూ ఏరియాలో జిఎం కార్యాలయం ఎంతో కీలకమని, ఇక్కడ తీసుకునే నిర?యాల వలన గనులలో పనులు త్వరత గతిన పూర్తవుతాయని, మీ అందరి సహకారంతో రెండున్నర సంవత్సరాలు ఏరియా లో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించానని, అందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు, క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వోటుజిఎంలు యం. రామ్మోహన్, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, విభాగాధిపతులు బి.సుదర్శనం, రాజేంద్ర కుమార్, మురళి క ృష?, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి , సి.జె.సురేఖ, రాజేశ్వరి, ఐలయ్య, రవి చరణ్, షబ్బీరుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యూనివర్సల్ ఐ.ఐ.టి. ఫౌండేషన్ హై స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు




పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 31 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల పరిధిలోని ఘన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామపంచాయితీలో ఉన్న ప్రముఖ విద్యాసంస్థ యూనివర్సల్ ఐ.ఐ.టి. ఫౌండేషన్ హై స్కూల్ లో బుధవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.


ఈ కార్యక్రమానికి నర్సరీ విద్యార్థుల తాతయ్యలు, నాయనమ్మలు, అమ్మమ్మలను ఆహ్వానించి, చిన్నారుల చేతుల మీదుగా వేదికపై శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందఠరేగా తాతయ్యలు, నాయనమ్మల కోసం ప్రత్యేకంగా ఆటల పోటీలు నిర్వహించగా, గెలుపొందిన వారికి పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేసింది. అత్యధిక సంఖ్యలో బహుమతులు అందజేయడం విశేషంగా నిలిచింది. కార్యక్రమంలో చిన్నారుల రైమ్స్, ఉపన్యాసాలు, సందరోచిత న ృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందఠరేగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ గారు, ప్రధానోపాధ్యాయులు శ్రీ సయ్యద్ అఫ్జల్ గారు మాట్లాడుతూ, పిల్లలు తమ తల్లిదండ్రులను ఎలా గౌరవిస్తారో, అలాగే తల్లిదండ్రులు కూడా కుటుంబంలోని పెద్దలను గౌరవించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు సర్వస్వం ధారపోస్తారని, అందుకే పిల్లలు పెద్దలను గౌరవిస్తూ వారి అవసరాలను తీర్చాల్సిన బాధ్యత కలిగి ఉండాలని విలువైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో కుటుంబ విలువలు, సంస్కారం పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి ప్రతినిధి తెలుగు రాష్ట్రాల ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, కార్పొరేటర్లకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, మీడియా మిత్రులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన షేక్ చాంద్ పాషా. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ నవీన ఆశలతో, నూతన ఆశయాలతో వినూత్న ఆరంభాలతో, సరికొత్త ఆలోచనలతో, గతం మిగిల్చిన జ్ఞాపకాలతో, సంతోషాలను పంచిన క్షణాలతో, చేదు అనుభవాల పాఠాలతో, మరో మజిలీని స్వాగతుస్తూ...మీ కలలు సాకారం కావాలని ఈ సంవత్సరం అంతా మీరు విజయాలతో సఫలం కావాలని ఆకాంక్షించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా.

## సహచర స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 31: మండలంలోని కోమల్ల గ్రామంలో ఇటీవల మ ృతి చెందిన వరిగెల మల్లేష్ కుటుంబానికి అతని చిన్ననాటి స్నేహితులైన 1999-2000 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం రూ.40 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బంద మల్లేష్, వేల్పుగొండ మహేందర్, ఎలిమినేటి సత్యనారయణ, ఉల్లి అశోకు తదితరులు పాల్గొన్నారు.

## వైరా 14వ వార్డులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాలను గిఫ్ట్ గా ప్రజలకు అందించిన నాయకులు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 వైరా(అక్షరం న్యూస్)

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు

పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సహకారంతో వైరా మున్సిపాలిటీ 14 వ పుర ప్రజలకు నూతన సంవత్సర సందఠరేగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోటో తో కలిగి ఉన్న గోడ గడియారాల ను వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ ఆధ్వర్యంలో అందించారు. ముఖ్య అతిథులుగా వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్ పాల్గొన్నారు...

ఈ సందఠరేగా నాయకులు మాట్లాడుతూ... 2025 నుంచి 2026 నూతన సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందఠరేగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మా తరపున మీ అందరికీ గోడ గడియారాల ను గిఫ్ట్ గా అందించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ వైరా మున్సిపాలిటీ అభివ ృద్ధి చేస్తూ ఇంకా అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఈ సందఠరేగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ క ృషితో ఇంకా మరింత అభివ ృద్ధి చేసుకుంటామని ఈ సందఠరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పమ్మి వెంకయ్య, గొల్లపూడి క ృషా?రావు, కొల్లి రమేష్, భూక్యా రాముడు, వీరంశెట్టి సీతారాములు, తేజవత్ నాగేశ్వరరావు, వాంకుడోతు భిక్యా, తేజవత్ స్వామి, పమ్మి విజయ్ కుమార్, పమ్మి గోపాల్ కర్లకంటి నవీన్, తదితలు పాల్గొన్నారు...

## రైతులకు యూరియా అందించాలి

**అధికారులను కోరిన.. అనిల్ చౌదరి**

**రైతుల సమస్యలను తెలుసుకుంటున్న..జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామ సొసైటలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ ఏఈఓ త్రివేణి జరిగిన సమావేశంలో జిల్లా యువజన నాయకులు అడపా అనిల్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందఠరేగా అనిల్ చౌదరి మాట్లాడుతూ నూతన కాల్ సొసైటీలో రైతులకు యూరియా ఇబ్బందులు జరగకుండా త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. అనంతరం ఏఓ తాజుద్దీన్ ను యూరియా కొరత లేదని అందుబాటులో యూరియా రైతులకు ఇచ్చేందుకు అన్ని చర్యలు చేపట్టామని జరిగిన సమావేశం లో అడపా అనీల్ చౌదరి తెలిపారు. ఏఈఓ త్రివేణి దేవరపల్లి మధు.నూతన కల్లు గ్రామ రైతు లు తో కలిసి మాట్లాడారు ఈ సందఠరేగా నూతన సంవత్సర శుభాకాంక్షలు అడ్వాన్స్ తెలియజేశారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. రాష్ట్ర ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, మీడియా మిత్రులకు, బీసీ సంఘాల నాయకులకు, కాలనీల అసోసియేషన్ సంఘం అధ్యక్షులకు, కొత్తగా ఎన్నికైన సర్పంచులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన బేరి. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ బీసీ సంఘాలు బలపడాలి బీసీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని పాలించే దిశగా ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, ఐక్యమత్యమే మహాబలమని, బీసీలందరూ సంఘటితం కావలసిన సమయం ఆసన్నమైందని తెలిపారు. నవీన ఆశలతో, నూతన ఆశయాలతో వినూత్న ఆరంభాలతో, సరికొత్త ఆలోచనలతో, గతం మిగిల్చిన జ్ఞాపకాలతో, సంతోషాలను పంచిన క్షణాలతో, చేదు అనుభవాల పాఠాలతో, మరో మజిలీని స్వాగతుస్తూ...మీ కలలు సాకారం కావాలని ఈ సంవత్సరం అంతా మీరు విజయాలతో సఫలం కావాలని ఆకాంక్షించిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.

## గ్రామ అభివృద్ధి లక్ష్యం..సమస్యల పరిష్కారమే మా ధ్యేయం...

**జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అనిల్ చౌదరి**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 /తల్లాడ (అక్షరం న్యూస్)
గ్రామంలోని సమస్యలను జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అడపా అనిల్ ద ృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయనఅడపా అనీల్ ఆధ్వర్యంలో పనులు నూతనకల్ గ్రామ సర్పంచ్ తెలుపుట్ట శ్రీదేవి పంచాయతీ కార్యదర్శి రాంబాబు యువజన నాయకులు అడపా అనీల్ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ పైపులు లీక్ అవ్వడంతో నీటి సరఫరా అందట్లేదని గ్రామ ప్రజలు ఇబ్బంది పట్టడంతో వెంటనే స్పందించి అధికారులు మాట్లాడి నీటి సమస్య ను పైపు లీకేజ్ మరమ్మతులు చేయించి మంచినీటి సరఫరాలను ప్రారంభించారు. ఈ సందరరేగా సర్పంచ్ శ్రీదేవి అనిల్ చౌదరకు కాలనీ వాసులు క ృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు. పాల్గొన్నారు.

## ఆక్స్‌పర్డ్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



కరీంనగర్ చిగురుమామిడి అక్షరం డిసెంబర్ 31(అక్షరం న్యూస్)
చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని ఆక్స్‌పర్డ్ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు వారు తీసుకోవలసిన పౌష్టిక ఆహారం గురించి అవగాహన కల్పించారు. పిల్లల చేత అనేక రకాలైన ఫ్రూట్స్. వెజిటేబుల్స్ తో కూడిన పౌష్టిక ఆహారాన్ని తయారు చేయించి పిల్లలందరికీ రుచి చూపించారు. ఈ సందరరేగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలు చాక్లెట్. కేకులు. పిజ్జాలు. బర్గర్ లాంటి జంక్ ఫుడ్ తినడం వల్ల అతి తక్కువ వయసులోనే బిపి. షుగర్. ఊబకాయం లాంటి వ్యాధులకు గురి అవుతున్నారు కావున అలాంటివి తినకూడదు అని పిల్లలకు తెలియ చెప్పడానికి ఈ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది అన్నారు. సాధారణంగా 31 డిసెంబర్ రోజు అందరూ కేకులు కట్ చేసి కూల్ డ్రింక్స్ తాగుతారు కానీ మా పాఠశాలలో కేకులు. చాక్లెట్. కూల్ డ్రింక్స్ నిషేధించాము ఎవరైనా పుట్టినరోజు జరుపుకోవాలంటే కూడా కేకులు. చాక్లెట్స్ బదులుగా క్యారెట్. బీట్రూట్. ఆపిల్స్. ఖర్జూర లాంటి పండ్లు మాత్రమే తెచ్చి వాటిని కట్ చేసి పుట్టినరోజు జరుపుకోవాలని నిబంధన చేశాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కూన సంపత్ మరియు ఉపాధ్యాయులు మంజుల. రమ్య. శైలజ. సంధ్య. సమత. శిరీష. రాధిక. సుస్మిత. సనా ఆఫ్రిన్. జరీనా బేగం. చాందిని మాలిక్. సంగీత కుజూర్. ఎలిజిబెత్ లక్రా మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూట్యూబర్ అన్వేష్‌పై పోలీస్ కేసు

**హైదరాబాద్ ,ఖమ్మంలో కేసులు నమోదు**

హైదరాబాద్,డిసెంబర్31(అక్షరం న్యూస్)
యూట్యూబర్ అన్వేష్‌పై కేసు నమోదైంది. ఇటీవల సోషల్ మీడియాలో ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ సినీనటి కరాటే కల్యాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అభ్యంతర కంటెంట్ ప్రచారం చేశారని అందులో పేర్కొన్నారు. దీంతో అన్వేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అన్వేష్‌పై ఖమ్మంలోని ఖానాపురంహవేలి ఠాణాలోనూ ఇప్పటికే కేసు నమోదైంది. విశాఖపట్టణానికి చెందిన అన్వేష్ అనే యువకుడు విదేశాల్లో ఉంటూ యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్నాడు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా హిందువులు పూజించే సీతాదేవి, ద్రౌపదీదేవిలపట్ల అసభ్యంగా ఇటీవల అతడు వీడియో విడుదల చేశాడు. దానవాయిగూడేనికి చెందిన జి.సత్యనారాయణరావు అనే వ్యక్తి ఆదివారం రాత్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.యూట్యూబర్ అన్వేష్‌పై హైదరాబాద్‌లోని పంజాగుట్ట, ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ దేవతలు, మహిళలను కించపరిచేలా మాట్లాడాడని అన్వేష్‌పై ఫిర్యాదులు అందడంతో రెండు కేసులు నమోదు చేశారు. దేవీ దేవతలను యూట్యూబర్ అన్వేష్ దూషించాడని సినీ నటి, బీజేపీ నాయకురాలు కరాటే కళ్యాణి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కళ్యాణి ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకున్నారు. దీనిపై త్వరలోనే అన్వేష్‌కు పంజాగుట్ట పోలీసులు నోటీసులు జారీ చేయనున్నారు. యూట్యూబర్ అన్వేష్ చేసిన వ్యాఖ్యలు సామాజిక భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఆ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు సేకరించిన అనంతరం తదుపరిచర్యలు తీసుకుంటామని ఖమ్మం అర్బన్ పోలీసులు వెల్లడించారు.

## ఆగని యూరియా కష్టాలు

వరంగల్,డిసెంబర్31అక్షరం న్యూస్)యూరియా కోసం రైతులు నరకయాతన పడుతున్నారు. ఎముకలు కొరికే చలిలోనే అవస్థలు పడుతూ రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైతు వేదిక వద్ద రాత్రి నుంచే ఎరువుల కోసం బారులు తీరారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రం వద్ద తెల్లవారుజాము 3 గంటల నుంచే రైతులు క్యూలైన్లలో నిలబడ్డారు. చలికి దుప్పట్లు కప్పుకొని, స్వెటర్లు వేసుకుని టోకెన్ల కోసం రాత్రంతా ఉప్పరపల్లి రైతు వేదిక వద్ద జాగరణ చేశారు. వర్షాకాలంలో ఇబ్బందులు పడ్డా యాసంగి పంటకైనా సరిపడా యూరియా అందుతుందని ఆశతో మక్క, వరి పంటలు వేశామని, అయినప్పటికీ తిప్పలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించినా, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.

# ఆందోళనకరంగా డ్రగ్స్, ఆన్‌లైన్ మోసాలు !

హైదరాబాద్,డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)
మాదకద్రవ్యాలు, గంజాయి, డిజిటల్ అరెస్టులు, ఆన్‌లైన్ మోసాలు ఇప్పుడు సమాజాన్ని ఆందోళన కలిగిస్తోంది.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాలకు తోడు, ఆన్‌లైన్ మోసాలు విపరీతంగా చూసాం. గతేడాది విపరీతంగా దాడులు చేసి మదకద్రవ్యాలను, గంజాయిని పట్టుకున్నా చీమల పుట్టల్లా దుండగులు పుట్టుకుని వస్తున్నారు. కొత్త సంవత్సరం ముందు మాదకద్రవ్యాల పట్టివేత జరుగుతున్నా ఇంకా ఆగడం లేదు. పోలీస్ శాఖ గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రత్యే దష్టితో కృషి చేస్తోంది. ఆన్‌లైన్ మోసాలపై తరచూ హెచ్చరికలు చేసి, ప్రకటనలు గుప్పిస్తున్నా..మోసాలు ఆగడం లేదు. ప్రజలు ఏమరుపాటు కారణంగా మోసాలు సాగుతున్నాయి. ప్రస్తు డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అంతే వేగంతో సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లే లక్ష్యంగా, విదేశీ గడ్డపై నుంచి భారతీయుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. గత రెండేళ్లలోనే బాధితులు వేల కోట్లను కోల్పోయారు. ఒకవైపు వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే, మరోవైపు రికవరీ మాత్రం నామమాత్రంగానే ఉండటం ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఆధునిక సాఫ్ట్‌వేర్ టూల్స్‌తో దర్యాప్తును వేగవంతం చేస్తున్నప్పటికీ, నేరగాళ్ల నెట్‌వర్క్ అంతర్జాతీయ స్థాయికి విస్తరించడం సవాలుగా మారింది.
లో సైబర్ కేసులు నమోదనేది కేవలం సాంకేతికంగా ఓ సంఖ్యగా కనబడుతున్నప్పటికీ.. పోగొట్టుకున్న నగదును తిరిగి తీసుకొచ్చి వారికి అందించడం పోలీస్‌శాఖకు ఓ సవాలుగా మారింది. పోలీస్‌శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని చెబుతున్నప్పటికీ వైట్ కాలర్ నేరాల్లో రికవరీలను గమనిస్తే పేలవంగా కనబడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. దీనికి మోసగాళ్లే అత్యాధుని టెక్నాలజీ వాడుతున్నారని గుర్తించాలి. సైబర్, డిజిటల్ నేరాలకు పాల్పడే వారు ఇతర దేశాల్లో ఉంటూ ఆపరేట్ చేయడంతోపాటు నగదు బదిలీ అయిన నిమిషాల్లోనే ఆ నగదు విదేశాలకు బదిలీ చేయడం, క్రిప్టో కరెన్సీగా నేరస్తుల వెనుక ముఠాలు పనిచేస్తుండటంతో రికవరీ కష్టంగా మారిందని పోలీస్ ఉన్నతాధికారులే పేర్కొంటున్నారు. ఎపిలో సైబర్ కేసులు



2024లో 66,507 నమోదు కాగా, ఈ ఏడాది (2025) ఇప్పటి వరకు 62,414 నమోద య్యాయి. ఇందులో గతేడాది 2,877 కేసులు, ఈ ఏడాది 2,332 కేసులు ఎఫ్ఐఆర్ అయినట్లు పోలీస్ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. రెండేళ్లలో ప్రజలు నష్టపోయింది రూ.1,789 కోట్లు కాగా, ఇందులో గతేడాది రూ.974 కోట్లు, ఈ ఏడాది రూ.815 కోట్లుగా ఉంది. ఇందుకు సంబంధించి గతేడాది రూ.123 కోట్లు, ఈ ఏడాది రూ.98 కోట్లను బ్యాంకుల్లో విత్ హోల్డ్‌లో పోలీస్‌శాఖ పెట్టించగలిగింది. ఇక నష్టపోయిన నగదులో గతేడాది రూ.4.7 కోట్లు, ఈ ఏడాది కేవలం రూ.3 కోట్లను రాబట్టగలిగింది. ఇక ఆర్థిక నేరాలకు సంబంధించి గతేడాది 7,667 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 8,034 కేసులు నమోదై 4.78 శాతం వృద్ధి రేటు కనబడుతోంది. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లను లక్ష్యంగా చేసుకుని, మభ్యపెట్టి డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇందులో అత్యధికంగా చీటింగ్, నేరపూరిత సంఘటనలు, నమ్మకద్రోహాలు వంటి ఘటనలు వల్ల కేసులు పెరుగుతున్నట్లు పోలీస్‌శాఖ పేర్కొంటోంది. రాష్ట్ర వ్యాప్తంగా నేరాల నియంత్రణకు డ్రోన్లు, సిసి టివిలు, ఎఐ హాక్‌థాన్, ఎఐ టూల్స్‌ను కూడా ఉపయోగిస్తున్నామని వార్షిక నివేదికలో పోలీస్‌శాఖ వెల్లడించింది. ఇకపోతే తెలంగాణ, ఆంధ్రాల్లో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతుండడం, వీటికి మత్తుకు యువత బానిసలవుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు అనే తేడా లేకుండా ఎక్కడ పడితే డ్రగ్స్, గంజాయి పట్టుబడుతున్నాయి. ఈ ఏడాది 30శాతానికి పెరిగిన ఎన్డీపీఎస్ అంటే నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్స్ కేసుల సంఖ్య




తెలంగాణలో 'మత్తు' మూలాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈగల్ ఫోర్స్ డ్రగ్స్ రహిత తెలంగాణెళి లక్ష్యంగా దాడులు విపరీతంగా చేస్తోంది. అయితే దాడులు విపరీతంగా ఉన్నా గతంతో పోల్చితే 39శాతం యువత డ్రగ్స్‌కు బానిసలు కావడం దురదృష్టకరం. 2023లో రూ.94.39 కోట్లు, 2024లో రూ.139.69 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటే ఈ ఏడాదిలో రికార్డు స్థాయిలో రూ.172.93 కోట్ల విలువైన సింథటిక్ డ్రగ్స్, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్‌రెడ్డి ప్రకటించిన వార్షిక నివేదికలో చెప్పారు. ఈ ఏడాది ఎన్డీపీఎస్ కేసుల్లో 81మందికి శిక్ష పడినట్టు తెలిపారు. సుమారు రూ.41.47 కోట్ల విలువైన ఆస్తులను డ్రగ్స్ పెడ్లర్ల నుంచి జప్తు చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విస్తరిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎక్కడిక్కడ ప్రచారం ముమ్మరం చేశారు. ఈ ఏడాది 571కార్యక్రమాలు చేపట్టామని, 47,881మంది యాంటీ డ్రగ్ సోల్జర్స్‌ను ఎన్‌రోల్ చేశామని డిజిపి పేర్కొన్నారు. కల్తీ కల్లు కేసుల్లో రూ.42 కోట్ల విలువైన ఆల్ప్రజోలం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు 2,337 కేసుల్లో 26,988 కిలోల డ్రగ్స్‌ను నిర్వీర్యం చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే ప్రజలు అప్రమత్తంగా లేకపోవడం మరో ఎత్తు. తమ పిల్లలు ఎక్కడ డ్రగ్స్ బారిన పడుతున్నారో తల్లిదండ్రులు గుర్తించడం లేదు. అలాగే పలుమార్లు పలురకాలుగా హెచ్చరికలు చేస్తున్నా ఆన్‌లైన్ మోసాల బారిన పడుతూనే ఉన్నారు. ఈ విషయాల్లో ప్రజలు ముందుగా చైతన్యం కావాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా అప్రమత్తంగా ఉండాలి.

# అమరావతికి భూములిచ్చిన రైతుల్లో ఆందోళన

## కొత్తగా మళ్లీ ల్యాండ్ పూలింగ్‌కు రంగం సిద్ధం

అమరావతి,డిసెంబర్31అక్షరం న్యూస్)
అమరావతి రైతుల ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. త్రిసభ్య కమిటీ తరచూ సమావేశం అవుతున్నా వారి సమస్యలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రైతులకు ఇవ్వాల్సిన ప్లాలట్లను, నష్టపరిహారం విషయంలో మాటలతో సరిపెడు తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. పాత వ్యవహారాలనే పక్కన పెట్టి కొత్తగా మళ్లీ పూలింగ్ చేపట్టే పనిలో చంద్రబాబు ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించ
నున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన



తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడి–లేమ్లలెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే ప్రభుత్వం చెప్పినట్లుగా క్షేత్రస్థాయిలో జరగడం లేదన్న ఆరోపణలను మంత్రి నారాయణ పట్టించుకోవడం లేదు. కేంద్రమంత్రి పెమ్మసాని కూడా రైతుల ప్లాట్ల సమస్యలను పట్టించుకోవాలని కోరుతున్నారు.

## దస్తగిరి కుటుంబానికి 52,000 ఆర్థిక సహాయం చేసిన పాత స్నేహితులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మన క్లబ్ బాయ్ స్వర్గీయ దస్తగిరి చిన్ననాటి మిత్రులు సెక్రడ్ హార్ట్ హైస్కూల్‌లో చదువుకున్న తోటి విద్యార్థులు దస్తగిరి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు.రూ. 52,000వేలు దస్తగిరి కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ బాండ్ ను కుమారుడు సమీర్ కు అందించారు. బాండ్ తో పాటు 50 కిలోల బియ్యం కూడా అందించారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి చిన్ననాటి మిత్రులు రాజేశం, రాజేంద్రప్రసాద్, సమ్మిరెడ్డి, రమేష్,అజయ్, శ్రీనివాస్,మల్లేష్,వెంకటరమణ, మంజు,శ్రీలక్ష్మి, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎండి రషీద్ అహ్మద్ జ్ఞాపకార్థం..

- **పేదలకు బ్లాంకెట్ల పంపిణీ..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)



కూసుమంచి మండలం గుర్వాయిగూడెం గ్రామంలోని నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి పేదలకు కూసుమంచిలోని గ్లోబల్, రెయిన్బో స్కూల్ జె.వి.ఆర్ కళాశాల ఆధ్వర్యంలో స్వర్గీయ ఎండి రషీద్ అహ్మద్ జ్ఞాపకార్థం బుధవారం బ్లాంకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోత్ భిక్షాం నాయక్ ,రషీద్ అహ్మద్ సతీమణి షాహిదా బేగం కూతురు నాజియా, గ్రామ ఉప సర్పంచ్ పందిరి సంపత్ రెడ్డి, పంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు ఎస్ వెంకటరెడ్డి, పందిరి నర్సిరెడ్డి, కిరణ్ రెడ్డి, ఎం వెంకన్న, వార్డ్ మెంబర్ సతీష్, వార్డ్ మెంబర్ రమాదేవి, వార్డ్ మెంబర్ దుర్గారావు, వార్డ్ మెంబర్ పద్మ , బి వెంక రెడ్డి, సైదులు, సీతారాములు, విజయనిర్మల, లక్ష్మి, చిన్న వీరయ్య,కుమార్, వినీత్, హుస్సేన్, భాను, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్ప స్వామి అఖండ శరణు ఘోష, ఎక్కాహంలో పాల్గొనండి

- **అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర పి ఆర్ ఓ జనగామ తిరుపతి**

జ్యోతి నగర్ డిసెంబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: లోక కళ్యాణార్థం జనవరి 1 గురువారం నాడు ఎన్టీపీసీ హరిహర దేవాలయ ప్రాంగణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో అఖండ శరణు ఘోష మరియు ఎక్కాహం కార్యక్రమం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర పి ఆర్ ఓ తిరుపతి తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. నిరంతరాయంగ స్వామి వారికి జరిగే పుష్పాభిషేకం మరియు శ్రీఅయ్యప్ప స్వామి అఖండ శరణు ఘోషలో పాల్గొని పునీతులు కావాలి అని అలాగే మన సంకల్పాలను స్వామి వారికి నివేదిస్తూ కర్పూర నీరాజనం చేస్తే సకల జనులకు సత్ఫలితాలు ఉంటాయి అన్నారు. కావున లోకకల్యాణార్థం జరిగే ఈమహాత్కార్యంలో ప్రతి ఒక్కరు పాల్గొని స్వామి వారి కటాక్షం పొందాలి అని కోరారు. మరిన్ని వివరాలకు 9440129103 అనే నంబర్ లో సంప్రదించాలి అని కోరారు

## శేరిలింగంపల్లి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినభారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి నియోజకవర్గం శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, కార్పొరేటర్లకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు, మీడియా మిత్రులకు, ప్రజా ప్రతినిధులకు, సంఘాల నాయకులకు, కొత్తగా ఎన్నికైన సర్పంచులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భారాస సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ నవీన ఆశలతో, నూతన ఆశయాలతో వినూత్న ఆరంభాలతో, సరికొత్త ఆలోచనలతో, గతం మిగిల్చిన జ్ఞాపకాలతో, సంతోషాలను పంచిన క్షణాలతో, చేదు అనుభవాల పాఠాలతో, మరో మజిలీని స్వాగతుస్తూ...మీ కలలు సాకారం కావాలని ఈ సంవత్సరం అంతా మీరు విజయాలతో సఫలం కావాలని ఆకాంక్షించిన చిర్రా రవీందర్ యాదవ్.

# వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ...





- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **వన సంరక్షణ సమితి బృందాల ఆర్థికాభివృద్ధి కి చర్యలు..**
- **వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ /కల్లూరు, డిసెంబర్ 31(అక్షరం న్యూస్)

వన సంరక్షణ సమితి తో అటవీ సంరక్షణ, అభివృద్ధికి అటవీ శాఖ కు చక్కటి సహకారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం కల్లూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో నిర్మించిన వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, వన సంరక్షణ సమితిని ప్రోత్సహిస్తే, అడవికి మంచి జరుగుతుందని అన్నారు. కనకగిరి, పులిగుండాల తదితర అటవీ ప్రాంతాల్లో 4 నుండి 5 వన సంరక్షణ సమితులు క్రియాశీలకంగా పనిచేస్తున్నట్లు ఆయన అన్నారు. ఇందులో నుండి గుర్తించిన ఒక సమితిని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని వారిని ఆర్థికంగా ప్రోత్సహించడానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. విదేశాలకు విహారాలకు కోట్లు పెట్టి వెళతారని, మన చుట్టూ విహారానికి అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని అన్నారు. జిల్లాలో పులిగుండాల, కనకగిరి హిల్స్ సుమారు 35 వేల ఎకరాలకు ఒకే బిట్ గా అటవీ ప్రాంతం విస్తరించివుందని తెలిపారు. ఈ ప్రాంతం ఎంతో బాగుందని, విదేశాల్లో ఉన్న పర్యాటక ప్రాంతాల రేంజ్ లో వీటిని తీర్చిదిద్దే అవకాశం ఉందని అన్నారు. అడవులను రక్షించుకుంటూ, వన్యప్రాణులను కాపాడుకుంటూ, వినోదానికి, గిరిజనులకు ఉపయోగ పడి, లబ్ది కలిగే విధంగా ప్రోత్సహిస్తూ ప్రణాళిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కార్యాచరణకు కావాల్సిన నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అటవీ పరిరక్షణ చాలా అవసరమని, అటవీ పరిరక్షణలో పౌరులుగా మన అందరిపై బాధ్యత ఉందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, 13 లక్షల వ్యయంతో వన సంరక్షణ సమితి సమావేశ మందిరాన్ని నిర్మించి, ప్రారంభించుకున్నామన్నారు. 35 వేల ఎకరాల అటవీ ప్రాంతాన్ని కబ్జా, ఆక్రమణ నుండి కాపాడడంలో వన సంరక్షణ సమితి పాత్ర కీలకంగా ఉందన్నారు. వన సంరక్షణ సమితి ఆర్థికాభివృద్ధి కి జిల్లా యంత్రాంగం నుండి అన్ని విధాలా సహకారం ఇస్తామన్నారు. కనకగిరి, పులిగుండాల, నీలగిరి పార్క్ లలో వారాంతం గడిపేలా అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, అడవులు, చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదన్నారు. పర్యావరణ పరిరక్షణకు అడవులు ఎంతో అవసరమన్నారు. చెట్ల పెంపకం, వన సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పులిగుండాల, కనకగిరి హిల్స్ ప్రాంతాలను ప్రోత్సహించి అభివృద్ధి చేస్తే, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు ఆదాయంతో పాటు ఉపాధి లభిస్తుందని తెలిపారు. అంతకుముందు మంత్రి పులిగుండాల ఎకో టూరిజం విహారానికి రెండు వాహనాలను ప్రారంభించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారిచే ఉచితంగా పంపిణీ జ్యూస్, సబ్బులు, విస్తరాకులు తయారీ యూనిట్లను వన సంరక్షణ సమితిలకు అందజేశారు. వన సంరక్షణ సమితి సభ్యులను మంత్రి సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ వసుంధర యాదవ్, ఎఫ్ డిఓ మంజుల, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నీరజ ప్రభాకర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై దుష్ప్రచారం అవాస్తవం





- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.**

మంచిర్యాల జిల్లా / మంచిర్యాల / డిసెంబర్ 31 / అక్షరం న్యూస్ –:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'జల్ సంచాయి జన బాగీదారి' కార్యక్రమంలో మంచిర్యాల జిల్లాకు లభించిన జాతీయ స్థాయి గుర్తింపుపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్పష్టం చేశారు. బుధవారం మందమర్రి మండలం పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో పర్యటించిన ఆయన, క్షేత్రస్థాయిలో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులపై ఎవరికైనా ఏమైనా అనుమానాలు ఉంటే క్షేత్రస్థాయిలో నివృత్తి చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులు, సిబ్బంది కష్టపడి పనిచేయడం వల్లే జాతీయ స్థాయిలో గుర్తింపు లభించి జిల్లాకు అవార్డు వచ్చిందని, ఈ విజయానికి అందరి సమిష్టి కృషే కారణమని తెలిపారు.?జిల్లాలో సి.ఎస్.ఆర్. మరియు డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు అధికారిక పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడంతో పాటు జియో టాగింగ్ కూడా నిర్వహించామని వివరించారు. ఈ పనులను కేంద్ర ప్రభుత్వ బృందం నెల రోజుల పాటు రాండమ్‌గా తనిఖీ చేసి నిర్ధారించిన తర్వాతే ఫోటోలను అధికారికంగా అంగీకరించారని పేర్కొన్నారు. అయితే, ప్రభుత్వ సహాయం లేకుండా ప్రజలు వ్యక్తిగతంగా చేసుకున్న పనులకు సంబంధించి 'క్యాచ్ ద రైన్' వంటి పథకాల్లో పబ్లిక్ పోర్టల్‌లో ఫోటోలు అప్‌లోడ్ చేసే వెసులుబాటు ఉందని, ఆ క్రమంలో ఎవరైనా తప్పుగా ఫోటోలు అప్‌లోడ్ చేసి ఉండవచ్చని తెలిపారు. కానీ అవార్డుకు సంబంధించిన పనులు మాత్రం పూర్తిస్థాయిలో ఎం.బి., మస్టర్లను తనిఖీ చేసిన తర్వాతే అప్‌లోడ్ చేయడం జరిగిందని, సోషల్ మీడియాలో వస్తున్న ఫోటోలకు ఈ అవార్డుకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగానికి అప్రతిష్ట తీసుకువచ్చే ఉద్దేశంతోనే కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు ఇలాంటి అవాస్తవాలను నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైరా లారీ ఓనర్స్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ..



- **మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ రంగారావు కు**
- **ఘన సన్మానం..**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31/ వైరా (అక్షరం న్యూస్)

వైరా లారీ ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు ఎన్.వి.ఎస్ గార్డెన్ నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలుపు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.వైరా మున్సిపాలిటీలోని ఎన్.వి.ఎస్ గార్డెన్ లో వైరా లారీ ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు షేక్ బాబు జానీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు రంగా జనార్ధన్ ను కలిసి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఈ సందరరేగా లారీ ఓనర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు యొక్క సమస్యలను వివరించి సమస్యలను పరిష్కరించాలని

లారీ అసోసియేషన్ లారీలను నిలుపుటకు

సరైన సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూటికి సత్యనారాయణ కి వివరించారు. వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే నమస్కారం చూస్తారని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ సెక్రెటరీ ముళ్ళపాటి రంగారావు, గౌరవ అధ్యక్షులు వక్కంతల సత్యం, మరియు లారీ ఓనర్స్ డ్రైవర్స్ పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, పోదిల హరినాథ్,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా వీరంశెట్టి సీతారాములు, పెద్దపోలు లక్ష్మయ్య, గొల్లపూడి కృష్ణా?రావు, కొల్లి రమేష్, మిట్టపల్లి శ్రీను, మరికంటి గోపి, వాంకుడోతూ భిక్యా, తేజవత్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ అందరికీ ఆదర్శం!

- నేత్రదానంతో ఇద్దరికి వెలుగులు నింపిన గోసిక ప్రకాష్
- వైద్య విద్యార్థుల పరిశోధనకు మెడికల్ కాలేజీకి దేహదానం
- భారీగా తరలివచ్చిన న్యాయవాదులు, గ్రామస్తులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది గోసిక ప్రకాష్(52) మంగళవారం గుండెపోటుతో గోదావరిఖనిలో మృతి చెందారు. తన మరణంలో కూడా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడమే కాకుండా.. తన దేహాన్ని కూడా వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు. న్యాయవాదిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆయన, సేవాభావంలోనూ సమాజానికి ఆదర్శంగా నిలిచారు. నేత్ర, అవయవ, శరీర దానాలపై లోతైన అవగాహన కలిగిన ప్రకాష్%ॐ%“నా మరణానంతరం మరొకరికి చూపు రావాలి%ॐ%వైద్య విద్యార్థులకు నా శరీరం పాఠంగా మారాలి”అనే ఉన్నత ఆలోచనతో ముందే అంగీకార పత్రాలను సదాశయ ఫౌండేషన్ కు రాసిచ్చారు. మంగళవారం గుండెపోటుతో ఆయన అకాలంగా కన్నుమూశారు. శోకసంద్రంలోనూ కుటుంబ సభ్యులు ప్రకాష్ సంకల్పాన్ని గౌరవించారు. వారి అంగీకారం మేరకు బుధవారం సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు ఆయన నేత్రాలను బుధవారం ఉదయం తల్లి మల్లమ్మ, భార్య సునీత, కొడుకు విజయ్ వర్షిత్, కూతురు నివేదిత దానం చేశారు. ఇక్కడితో ఆగలేదు ప్రకాష్ సేవా ప్రయాణంతన పార్థివ దేహాన్ని బుధవారం సాయంత్రం రామగుండం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి దానం చేసి, వైద్య విద్యార్థుల పరిశోధనకు దోహదపడేలా చేశారు. అనాటమీ విభాగానికి పార్థీవ దేహాన్ని అప్పగిస్తూ కుటుంబం మరోసారి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమాలకు ముందు గ్రామంలో నిర్వహించిన అంతిమయాత్రలో భావోద్వేగ దృశ్యాలు కనిపించాయి. బంధువులు, స్నేహితులు, న్యాయవాదులు, గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం గోదావరిఖని కోర్టు ముందు ప్రకాష్ పార్థీవ దేహానికి న్యాయవాదులు ఘనంగా నివాళులు అర్పించారు. కోర్టు నుంచి మెడికల్ కాలేజీ వరకు డీజే సౌండ్ కన్నీటి వీడ్కోలు పాటలతో న్యాయవాదులు భారీ ర్యాలీగా అంతిమయాత్ర నిర్వహించారు. మెడికల్ కాలేజీకి చేరుకున్న అనంతరం ప్రొఫెసర్లు, మెడికోలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పార్థీవ దేహానికి అనాటమీ హెచ్ఓడీ శశికాంత్ ఆధ్వర్యంలో గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాది ప్రకాష్ సేవా గుణాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత న్యాయవాదుల సంఘం (ఐలు) రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్యనారాయణ, కోశాధికారి ఇ.వేణుగోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, తెలంగాణ మహిళా విభాగం కన్వీనర్ చందాల శైలజ, గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ముచ్చకుర్తి కుమార్, కోశాధికారి ఎండీ ఉమర్, నాయకులు డి.గోపాల్ రెడ్డి, పంగ శంకర్, శ్రీలత, సబా, దేశెట్టి అంజయ్య, మల్లేశంతోపాటు సీనియర్ న్యాయవాదులు పెట్టం శ్రీనివాస్, నడిపెల్లి కిషన్ రావు, గోపాల్ రెడ్డి, మేడి చక్రపాణి, మధు, పూర్మ శ్రీనివాస్, మహిళా జూనియర్ న్యాయవాదులు, సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, కే.ఎస్.వాసు, నూతి సురేష్ కుమార్, ఎన్.శంకర్, రఘురాం తోపాటు సీఐటీయూ అర్జీ1 అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, సిమ్స్ అనాటమీ హెచ్ఓడీ శశికాంత్, జీజీహెచ్ ఆర్ ఎమ్ వో రేణుక, డాక్టర్లు తిరుమలేశ, ఓంశాంతి, ముస్త్యాల గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి కార్నియాలను దానం చేయడంతోపాటు మెడికల్ కాలేజీకి పార్థీవ దేహాన్ని దానం చేసి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబం సభ్యులను, అండగా నిలిచిన న్యాయవాదులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి భీష్మాచారి, అనంత రాములు కవిత, రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు పై. మల్లికార్జున్, ప్రమోద్ కుమార్, సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నరేందర్, జీజీహెచ్ ఆర్ ఎం ఓ దండే రాజు తదితరులు అభినందించారు. నేత్ర, దేహదాత ప్రకాష్ కు జోహార్లు అర్పిస్తూ, ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

### ఊరేగింపు సినిమా నిర్మాత

# నటుడు డివిఎస్ నారాయణ కన్నుమూత..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31/ వైరా (అక్షరం న్యూస్)



వైరాకు చెందిన దార్న వెంకట సత్యనారాయణ (77) బుధవారం ఉదయం 6 గంటలకు హైదరాబాదు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు డివిఎస్ నారాయణ వైరా గ్రామంలో పుణ్య దంపతులైన రామయ్య సీతమ్మలకు జన్మించారు రంగస్థలం నటులుగా పేరెన్నిక గన్న నటులు ప్రయోక్త దర్శకులు ఖమ్మం నగరంలో నిర్మించిన ఊరేగింపు సినిమా నిర్మాత బాబు మోహన్ అన్నపూర్ణల వంటి సినీ కళాకారులతో ఎన్నో నాటకాలలో పాత్రలు పోషించిన ఉత్తమ నటులు డివి ఎస్ నారాయణ వీరు ఏక్ దిన్ కా సుల్తాన్ హాస్య నాటికను 125 ప్రదర్శనలు తులసీ తీర్థం 50 ప్రదర్శనలు ఒక దీపం వెలిగింది సాంఘిక నాటికను 30 ప్రదర్శనలు ఇచ్చి ప్రజల అభిమానాన్ని చోరగున్న సీనియర్ రంగస్థలం నటులు జిల్లాలో కళాకారులు స్నేహితులు ముద్దుగా డివిఎస్ అని పిలుస్తుంటారు. ఒక దీపం వెలిగింది నాటికను ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి ఎన్నో అవార్డులను గెలుచుకున్నారు సాతులూరి సంపత్ కుమార్ అసోసియేషన్ స్థాపించి వీరు పరీక్ష ఇంటర్వ్యూ తెరవెనుక కుక్క వశీకరణం మొదలైన సాంఘిక నాటకాల్లో కళాకారులుగా జీవించారు. వైరాలో అనేక నాటక ప్రదర్శనలు ఇచ్చారు. ఆగస్టులో ఖమ్మంలో నెల వెన్నెల కార్యక్రమాల్లో ఖమ్మం కళాపరిషత్ ప్రజానాట్యమండలి అమరజీవి అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ వారు ఘనంగా సన్మానించి జిల్లా కలెక్టర్ చే అవార్డును అందజేశారు ఖమ్మం జిల్లాలో ఆణిముత్యం లాంటి కళాకారుడిగా గుర్తింపు పొందిన సీనియర్ కళాకారులు డివిఎస్ నారాయణ మృతి చెందటం పట్ల నాటక రంగానికి తీరని లోటు జరిగిందని తోటి కళాకారులు డాక్టర్ నాగబత్తిని రవి షేక్ సొందుహెబ్ దాసరాజు కుటుంబరావు కట్టా కృష్ణార్జునురావ్ ఏడు నూతల బుచ్చి రామారావు నాగబత్తిని భాస్కరరావు ఊరుకొండ వెంకటేశ్వరరావు సంపసాల వరదరాజు షేక్ పాషా చెరుకుమల్లి వెంకటేశ్వరరావు చల్లా కృష్ణారావు సూతకాని ప్రేమ్చంద్ బొర్రా రాజశేఖర్ సూతకాని జైపాల్ పెనుగొండ రామారావు బొర్రా గోవిందరావు దార్నా రాజశేఖర్ కట్ల రంగారావు మేడ ప్రసాద్ సూతకాని శ్రీకాంత్ నాయుడు సత్యనారాయణ నూతి వెంకటస్వామి నూతి సత్యనారాయణ ఐలూరి జగన్ మోహన్ రెడ్డి తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మాదినేని లక్ష్మణరావు మాదినేని దుర్గప్రసాద్ వనమా విశ్వేశ్వరరావు నూకల ప్రసాదరావు మిట్టపల్లి సత్యంబాబు పెద్ద ప్రోలు లక్ష్మయ్య లగడపాటి ప్రసాద్ పెరుగు గోపాలకృష్ణ తదితరులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.



## వేడుకలు శృతిమించకూడదు..

- నిబంధనలు అధికమిస్తే కఠిన చర్యలు..
- సీఐ అనిల్ కుమార్

పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 31 అక్షరం న్యూస్‌బీ

2026 నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. వేడుకల పేరుతో హద్దులు దాటి ప్రవర్తించే వారిపై, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు వద్ద విస్త ృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ఫొటోస్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ



జరిమానా, జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు.

## నూతన సంవత్సర కానుక డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క గోడ గడియారాలు పంపిణీ..

- వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్
- ముళ్లపాటి సీతారాములు ఆధ్వర్యంలో
- 13వ వార్డు ప్రజలకు పంపిణీ..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 వైరా (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 13 వ వార్డు నందు తెలంగాణ రాష్ట్ర అభివ ృద్ధి ప్రదాత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గోడ గడియారాల ను

వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు గడియారాలను వైరా మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ఆధ్వర్యంలో 13 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ బాబ జానీ ముళ్లపాటి రంగారావు రేగళ్ల శ్రీనివాసరావు బొగ్గుల సత్తిరెడ్డి మిరియాల శీను పఠాన్ హైమద్ ఖాన్ గోపిశెట్టి నరసింహారావు బానోత్ విజయ్ గూడూరు క ృష? అఖిశెట్టి నాగు కురిసేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో ముత్తుట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభం..

- ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ
- నమ్మకాన్ని కాపాడుకోవాలి..
- అనతి కాలంలో వ్యాపార పురోభివృద్ధి సాధించాలి..
- ప్రారంభించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31 (అక్షరం న్యూస్)

కొత్తగూడెం పట్టణంలో గల పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు ముత్తూట్ మినీ ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ నూతన బ్రాంచ్ ను టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆయన సూచిస్తూ అనతి కాలంలోనే వ్యాపార పురోభివ ృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీంపాషా,ఓబీసీ జిల్లా సెక్రెటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్, ప్రముఖ న్యాయవాది తెల్లబోయిన.రమేష్, వీరభద్రం, రవి,ఖమ్మం ఏరియా మేనేజర్ ఎం.సందీప్ కుమార్,కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ ఎనుముల. సత్యనారాయణ , పాల్వంచ బ్రాంచ్ మేనేజర్ రమేష్, డి.ఉదయభాస్కర్ , ఖలీల్ , పాషా , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు .

## వైరా మండలంలో యూరియాను కూపన్లు ద్వారా రైతులకు పంపిణీ..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 31/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మండల పరిధిలోని దాచాపురం, సిరిపురం అష్టగుర్తి, తాటిపూడి గ్రామాల్లో యూరియా పంపిణీ బుధవారం చేశారు. మండల వ్యవసాయ శాఖ అధికారి మయన్ మంజూఖాన్ పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి ఏఈవోలు ముందస్తుగా గ్రామాలలో యూరియా కూపన్స్ రైతులకి డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందన్నారు. తదనంతరం వెంటనే రైతులు సొసైటీలో యూరియా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వైరా మండల తహసీల్దార్ సిహెచ్ సురేష్, ఎంపీడీఓ బి సక్రియ, ఎస్సై పుష్పాల రామారావు, పవన్ లు పర్యవేక్షించారు. ఈ రోజున కూపన్స్ ద్వారా మండలంలో 1740 యూరియా బాగ్స్ ఎటువంటి అవంచనియ ఘటనలు జరగకుండా పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. సరిపడనంత ఉన్నదని రైతులు క ృత్రిమ కొరతను దయచేసి స ృష్టించ వద్దని మండల వ్యవసాయ అధికారి కోరారు. అవసరమైన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారులు సైదులు, వాసంతి, రాజేష్, కీర్తి పంచాయతీ సెక్రటరి లు గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## శివాజీని అందుకే ఆపలేదు: నవదీప్



'దండోరా' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో శివాజీ చేసిన కామెంట్స్ చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఆయన మాట్లాడేసమయంలో నవదీప్ కూడా స్టేజ్‌పై ఉన్నారు. తాజాగా ఈ సినిమా ప్రచారంలో భాగంగా చిత్రబృందం విద్యార్థులతో చిట్‌చాట్ నిర్వహించింది. 'శివాజీ మాట్లాడుతున్నప్పుడు మీారెందుకు ఆపలేదు' అనే ప్రశ్నకు నవదీప్ సమాధానమిచ్చారు. ఎవరైనా వేదికపై మాట్లాడేసమయంలో ఆపడం భావ్యం కాదన్నారు. శివాజీ చాలా సీనియర్ అని చెప్పారు.


## టాక్సిస్ మూవీలో గంగగా నయనతార



యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్ దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో నయనతార లుక్‌ను టీమ్ రిలీజ్ చేసింది. ఇందులో ఆమె గంగ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. మోడ్రన్ డ్రెస్‌లో గన్ పట్టుకొని పవర్‌ఫుల్ లుక్స్‌తో నయన్ కనిపించారు. ఈ చిత్రంలో ముగ్గురు హీరోయిన్‌లు ఉన్నట్లు మొదటినుంచి వార్తలు వస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ చిత్రబృందం ముగ్గురు హీరోయిన్ల లుక్‌లను వరుసగా విడుదల చేసింది. కియారా ఆడ్వాణీ నదియా పాత్రలో కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఆయన 19వ చిత్రంగా 'టాక్సిక్' తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది. 'కేజీయఫ్' తర్వాత యశ్ నటిస్తున్న సినిమా కావడంతో దీనిపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

## హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదు

**రాజాసాబ్ మొదటి సినిమా అన్న మారుతి**




ఇప్పటివరకూ ఇండియన్ స్క్రీన్ మీద హారర్ ఫాంటసీ కామెడీ సినిమా రాలేదని రాజాసాబ్ డైఎక్టర్ మారుతి అన్నారు. రాజాసాబ్ మొదటి చిత్రం అవుతుంది. కథ రాయడానికి సంవత్సరం పట్టింది. ఏడాదిన్నర పాటు మేకింగ్.. పోస్ట్‌ప్రొడక్షన్‌కు కూడా 7 నెలలు పట్టింది. మొత్తం సినిమా నాలుగు గంటలకు పైగా వచ్చిందని మారుతి తెలిపారు. ది రాజాసాబ్' కథను చెప్పడానికి ప్రభాస్ దగ్గరకు వెళ్లినప్పుడు ఆయన 'ఆదిపురుష్' సెట్‌లో రాముడి గెటప్‌లో ఉన్నారు. వినోదాత్మక కథ ఉంటే చెప్పమన్నారు. హారర్ కామెడీ కథ ఉందని చెప్పా. ఆయన వెంటనే ఓకే అన్నారు. ఆయన ఓకే చెప్పిన తర్వాత నేను స్టోరీలో మార్పులు చేసి ఫాంటసీ ఎలిమెంట్స్ యాడ్ చేశానన్నారు. ఇటీవల జరిగిన 'ది రాజాసాబ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దర్శకుడు మారుతి భావోద్వేగానికి గురైన విషయం తెలిసిందే. ప్రభాస్ గురించి చెబుతూ.. 'మీారు ఎదురుగా ఉంటే నా వల్ల కాదు..' అంటూ ఆయన భావోద్వేగంతో కన్నీరు పెట్టుకున్నారు. వెంటనే ప్రభాస్ వేదిక పైకి వచ్చి మారుతిని ఓదార్చారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల వేదికగా వైరలైంది. తాజాగా మారుతి ఓ ఇంటర్వ్యూలో దాని గురించి మాట్లాడారు. నేను ఆ సమయంలో ప్రభాస్ వేదిక పైకి వస్తారని అనుకోలేదు. నేను ఎమోషనల్ కాగానే ఆయన స్టేజ్ పైకి వచ్చి వెనకనుంచి హగ్ చేసుకున్నారు. వెంటనే 'సారీ డార్లింగ్' అని చెప్పా. 'ఫర్వాలేదు. ఈ కన్నీరు హృదయంలో నుంచి వచ్చేవి. నువ్వు ఎమోషనల్ అవుతావని ముందే ఊహించాను. నేను స్టేజ్ పైకి ఆలస్యంగా వచ్చాను. ముందే రావాల్సింది' అని ప్రభాస్ అన్నారు. ఎంత కంట్రోల్ చేసుకున్నా ఎమోషన్ ఆగలేదని మారుతి తెలిపారు.

# ప్రభాస్ పెళ్లి మారునాడే నా పెళ్లి

**నవీన్ పోలిఎట్టి సరదా కామెంట్స్**

టాలీవుడ్ యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి మరోసారి తన హ్యూమర్‌తో ప్రేక్షకులను నవ్వించారు. సంక్రాంతికి విడుదల కానున్న తన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన 'పెళ్లి రిసెప్షన్' ఈవెంట్‌లో మీడియా ప్రశ్నలకు చమత్కారంగా సమాధానాలు ఇచ్చారు. పెళ్లి గురించి ఎప్పటి నుంచో వస్తున్న వార్తలను ఎప్పుడు నిజం చేస్తారు? అని అడగగా.. ప్రభాస్ ఏ రోజైతే పెళ్లి చేసుకుంటారో, ఆ మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటలకు నేను పెళ్లి చేసుకుంటా అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్ అక్కడున్న వారిని నవ్వుల్లో ముంచెత్తడమే కాకుండా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఇప్పటివరకు వివాహం చేసుకోలేదు. ఎప్పటికప్పుడు తన పెళ్లి ప్రస్తావన వాయిదా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభాస్ పెళ్లి ఇప్పట్లో జరిగే అవకాశాలు లేవని ఇన్‌డైరెక్ట్‌గా చెప్పిన నవీన్, ఇకపై తనను కూడా పెళ్లి ప్రశ్నలతో ఇబ్బంది పెట్టొద్దన్న సందేశం ఇచ్చినట్టయ్యింది. అంతేకాదు ప్రభాస్‌తో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పిన నవీన్.. ప్రభాస్ అన్న స్విగ్గీలో ఆర్డర్ పెడితే ఓటీపీ నాకు వస్తుంది అంటూ మరో సరదా వ్యాఖ్య చేసి అభిమానులను ఆశ్చర్యపరిచారు. తనకు కాబోయే జీవిత భాగస్వామి గురించి మాట్లాడుతూ.. తనను ఎక్కువ ప్రశ్నలు అడగకూడదని, ఆమె కోసం తానే మారిపోతానని తెలిపారు. ఇక సంక్రాంతి బాక్సాఫీస్ పోటీపై స్పందించిన నవీన్ పోలిశెట్టి, మెగాస్టార్ చిరంజీవి చిత్రంతో పాటు తన సినిమా విడుదలవుతున్నా ఎలాంటి భయం లేదన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చి స్టార్‌గా ఎదగడానికి చిరంజీవి ఎంతోమందికి స్ఫూర్తి అని ప్రశంసించారు. చిరంజీవి నటించిన 'మన శంకర్ వరప్రసాద్ గారు' సినిమాను చూసేందుకు వచ్చే ప్రేక్షకులు తమ సినిమా 'అనగనగా ఒక రాజు' కూ వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం జనవరి 14న విడుదలకు సిద్ధంగా ఉండగా, నవీన్ కామెంట్స్‌తో సినిమాపై




ఆసక్తి మరింత పెరిగింది. ప్రచారంలో భాగంగా 'అనగనగా ఒక రాజు పెళ్లి రిసెప్షన్' పేరుతో ఈవెంట్ నిర్వహించారు. అందులో నవీన్ పొలిశెట్టి సందడి చేశారు. మీడియా అడిగిన ప్రశ్నలకు సరదాగా సమాధానమిచ్చారు.

# నువ్వు నాకు నచ్చావ్..నేడు రీరిలీజ్

'కొన్ని సినిమాలు డబ్బులు... మరికొన్ని సినిమాలు పేరునీ తీసుకొస్తాయి. గౌరవం మాత్రం చాలా కొన్ని సినిమాలే తీసుకొస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్' అలాంటి ఓ ప్రత్యేకమైన గౌరవాన్ని తీసుకొచ్చిన సినిమా అన్నారు ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్. ఆయన రచయితగా, విజయ్ భాస్కర్.కె దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. వెంకటేశ్, ఆర్తి అగర్వాల్ జంటగా నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మాత. ఈ చిత్రం జనవరి 1న రీరిలీజ్‌గా మరోసారి ప్రేక్షకల ముందుకొస్తోంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా నిర్మాత స్రవంతి రవికిశోర్ మాట్లాడుతూ ఈ సినిమా విడుదలై పాతికేళ్లయింది. ఇప్పటికీ 'నువ్వు నాకు నచ్చావ్' నిర్మాత అంటే నన్ను చూసే విధానం వేరుగా ఉంటుంది. ఈ సినిమా రూపొందడానికీ, ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం వెంకటేశ్. నటుడిగా ఎంతో అద్భుతంగా చేశారు. ఇతర నటులు, దర్శకుడు విజయ్‌భాస్కర్, రచయిత త్రివిక్రమ్, సంగీత దర్శకుడు కోటి... ప్రతి ఒక్కరి అత్యుత్తమ పనితీరు ఇందులో కనిపిస్తుంది. అందుకే ఈ సినిమా ఇప్పటికీ అలా నిలిచిపోయింది. ఇప్పటిలా అప్పుడు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఇతరత్రా దేశాల్లో విడుదల చేయలేదు. ఇప్పుడు మాత్రం అన్ని ప్రాంతాల్లోని ప్రేక్షకులూ చూసి ఆస్వాదించేలా భారీస్థాయిలో విడుదలకు సిద్ధం చేశాం' అన్నారు.త్రివిక్రమ్ మాట్లాడుతూ ఈ సినిమా క్రెడిట్ అంతా కథానాయకుడు వెంకటేశ్‌కే దక్కుతుంది. కథ చెప్పిన వెంటనే ఆయన చేస్తానని ముందుకొచ్చారు. అందరి జీవితాల్లో భాగమైన ఓ సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులంతా కలిసి ఓటీటీ, టీవీ మాధ్యమాల్లో చూశారు. సామూహిక అనుభవం కోసం అందరూ కలిసి మరోసారి థియేటర్లలో చూస్తారు' అన్నారు.



# మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇచ్చేనా..!

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ రీఎంట్రీ ఇవ్వనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. న్యూజిలాండ్‌తో జనవరి 11 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డేల సిరీస్‌లో షమీ బరిలోకి దిగుతాడని ప్రచారం జరుగుతోంది. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా ఆడుతున్న మహమ్మద్ షమీ పునరాగమనం కోసం తీవ్రంగా కష్టపడుతున్నాడు. అతని దేశవాళీ ప్రదర్శనతను బీసీసీఐ నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. సీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో చివరిసారిగా భారత్ జట్టు తరఫున ఆడిన షమీ.. మళ్లీ అవకాశం అందుకోలేకపోయాడు. ఛాంపియన్స్ ట్రోఫీ అనంతరం గాయంతో అతను జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఫిట్‌నెస్ సాధించి దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేసినా.. కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలనే యోచనతో సెలెక్టర్లు షమీని పట్టించుకోలేదు. భారత సెలెక్టర్ల తీరుపై షమీ కూడా అసహనం వ్యక్తం చేశాడు. తనకు సెలెక్టర్ల నుంచి ఎలాంటి సమాచారం లేదని చెప్పాడు. రిటైర్మెంట్ అంటూ వచ్చిన వార్తలను కూడా ఖండించాడు.విజయ్ హజారే ట్రోఫీ షమీ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్నాడు. బెంగాల్ తరఫున మూడు మ్యాచ్‌లు ఆడిన షమీ 6 వికెట్లు పడగొట్టాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌ల్లో 16 వికెట్లు తీసాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టులో షమీకి చోటు దక్కలేదు. అయితే న్యూజిలాండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్ కోసం సెలెక్టర్లు ఇంకా భారత జట్టును ప్రకటించలేదు.మరో రెండు రోజుల్లో ఈ జట్టును ప్రకటించనున్నారు. టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో బుమ్రాకు వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. ఈ క్రమంలోనే షమీని వన్డే టీమ్‌లోకి తీసుకోవాలనే ఆలోచనలో సెలెక్టర్లు ఉన్నట్లు తెలుస్తోంది. 'మహమ్మద్ షమీ ఎంపిక గురించి చర్చ జరుగుతుంది. అతని నైపుణ్యంపై ఎలాంటి సందేహం లేదు. కానీ అతని ఫిట్‌నెస్ గురించే ఆందోళన. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు అతను ఎంపిక కావచ్చు. అలాగే వన్డే ప్రపంచకప్ 2027లో కూడా అతను ఆడే అవకాశాన్ని కొట్టిపారేయలేం.'అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. వన్డే ప్రపంచకప్ 2023లో షమీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌స్ిప్ 2023 ఫైనల్ తర్వాత అతను ఒక్క టెస్ట్ మ్యాచ్ ఆడలేదు. ఫిట్‌నెస్ సమస్యల నేపథ్యంలో సెలెక్టర్లు పట్టించుకోలేదు. టీ20ల్లో ఈ ఏడాది ఫిబ్రవరి ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో చివరిసారిగా బరిలోకి దిగాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తరహాలో వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగి వరల్డ్ కప్ ఆడాలని షమీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# 2026లో భారత జట్టు చాలా బిజీ షెడ్యూల్



భారత పురుషుల క్రికెట్ జట్టు షెడ్యూల్ 2026లో చాలా బిజీగా ఉండబోతోంది. వచ్చే ఏడాది క్యాలెండర్‌లో ప్రతిష్టాత్మక టోర్నీలు ఆడనున్న టీమ్?ఇండియాకు కీలకం కానుంది. ఒకవైపు, భారత్ ఆతిథ్యమిచ్చే టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. మరోవైపు, ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో కోల్పోయిన ప్రాభవాన్ని తిరిగి సంపాదించుకోవడం ఇప్పుడు భారత జట్టు ముందున్న అతిపెద్ద సవాల్ మారింది. ముఖ్యంగా సొంతగడ్డపై దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన పరాజయం భారత టెస్ట్ చరిత్రలోనే ఘోరమైన ఓటమిగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో 2026లో జరిగే టెస్ట్ సిరీస్‌లు భారత జట్టుకు పరీక్షగా మారనున్నాయి. అఫ్గానిస్థాన్, శ్రీలంక, న్యూజిలాండ్ పర్యటనల్లో టెస్టులు ఆడనుంది. ఈ క్రమంలో భారత్ తిరిగి ప్రపంచ టెస్ట్ క్రికెట్‌లో తన స్థానం నిలబెట్టుకోగలదా? వైట్‌బాల్ క్రికెట్‌లో 2025లో భారత్ ఆధిపత్యం చలాయించింది. చాంపియన్స్ ట్రోఫీ విజయంతో పాటు, టీ20లో నెంబర్ 1 జట్టుగా భారత్ నిలిచింది. నూతన సంవత్సర ఆరంభంలోనే న్యూజిలాండ్‌తో భారత్ వన్డేలు, టీ20 సిరీస్‌లను ఆడనుంది. ఈ పర్యటనలో మొత్తం 3 వన్డేలు, 5 టీ20లు జరుగుతాయి. భారత్, శ్రీలంక సంయుక్త ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరుగుతుంది. గ్రూప్-ఏలో ఉన్న భారత్ తన లీగ్ మ్యాచ్‌లను కింది తేదీల్లో ఆడనుంది. వచ్చే ఏడాది టీమ్?ఇండియా దాదాపు 5 టెస్టులు, 18 వన్డేలు, 20 పైగా టీ20లు (ఆసియా క్రీడలు, వరల్డ్ కప్‌తో కలిపి) ఆడనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడనున్నారు. వీరిద్దరు టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించినందున వన్డేల్లోనే ఆడతారు. కాబట్టి 2026లో ఈ ఇద్దరు లెజెండ్స్ 12 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మైదానంలో అడుగుపెట్టనున్నారు. అయితే 2026లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు రోహిత్ శర్మ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించనున్నారు. 2026వ సంవత్సరంలో భారత మహిళల క్రికెట్ జట్టు ఫుల్ బిజీగా ఉండనుంది. భారత మహిళల జట్టు ఫిబ్రవరిలో ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఈ పర్యటనలో అన్ని ఫార్మాట్లలో మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 ప్రపంచకప్ ముగిసిన వెంటనే, భారత్, ఇంగ్లాండ్ మహిళల జట్ల మధ్య లార్డ్స్ మైదానంలో తొలిసారిగా ఒక టెస్ట్ మ్యాచ్ జరగనుంది. జూలై 10న ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 జపాన్‌లోని ఐచి-నాగోయాలో జరిగే 20వ ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు పాల్గొంటుంది. గత ఎడిషన్‌లో గెలిచిన స్వర? పతకాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా టీమ్?ఇండియా బరిలోకి దిగుతుంది.



## శ్రీలంకను వైట్ వాష్ చేసిన టీమిండియా



శ్రీలంక మహిళల జట్టుతో జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లోనూ భారత్ ఘన విజయం సాధించింది. తిరువనంతపురం లోని గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ ఉత్కంఠ పోరులో.. భారత మహిళల జట్టు 15 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది. ఈ విజయంతో సిరీస్‌ను భారత్ 5-0తో ముగించింది. తద్వారా లంకను వైట్ వాష్ చేసింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన శ్రీలంక బౌలింగ్ ఎంచుకోవడంతో భారత్ మొదట బ్యాటింగ్‌కి దిగింది. నిరీ?త 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (68బీ 43 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) సూపర్ ఇన్నింగ్స్ ఆడగా.. ఆమెకు తోడుగా అమన్‌జోత్ కౌర్ (21) నిలకడగా ఆడింది. ఇక ఇన్నింగ్స్ చివర్లో అరుంధతి రెడ్డి (27 నాటౌట్‌బీ 11 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకాశమే హద్దుగా చెలరేగడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఆ తర్వాత 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది.

కెప్టెన్ చమరి అటపట్టు (2) త్వరగానే పెవిలియన్ చేరింది. అయితే హసిని పెరీరా (65బీ 42 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్), ఇమేషా దులారి (50బీ 39 బంతుల్లో 8 ఫోర్లు) రెండో వికెట్‌కు 79 పరుగులు జోడించి భారత్‌ను భయపెట్టారు. వీరిద్దరూ అర్ధసెంచరీలతో రాణించినా.. కీలక సమయంలో భారత బౌలర్లు పుంజుకున్నారు. వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ శ్రీలంక ఇన్నింగ్స్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. నిరీ?త 20 ఓవర్లలో శ్రీలంక 7 వికెట్లు కోల్పోయి 160 పరుగులే చేయగలిగింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ, అరుంధతి రెడ్డి, స్నేహ రాణా, వైష?వి శర్మ, శ్రీ చరణి, అమన్‌జోత్ కౌర్ తలో వికెట్ తీసి సమిష్టిగా రాణించారు. ఈ ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో శ్రీలంక జట్టు ఒక్క విజయాన్ని కూడా నమోదు చేయలేకపోయింది. ఆడిన అన్ని మ్యాచ్ ల్లోనూ హర్మన్ ప్రీత్ సేన పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది.

## పాకిస్తాన్ క్రికెటర్లకు చేదు అనుభవం..



2007లో జరిగిన తొలి టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్ చేతిలో పాకిస్తాన్ ఓడిపోయింది. 2 ఏళ్ల తర్వాత పాక్ జట్టు ఎలాగైనా కప్ కొట్టాలని మరోసారి ఫైనల్ చేరింది. పాకిస్థాన్ జట్టు 2009 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో శ్రీలంకను 8 వికెట్ల తేడాతో ఓడించి చరిత్ర స ృష్టించింది. పాకిస్థాన్ తొలిసారి టీ2 ఛాంపియన్‌గా నిలిచింది. పొట్టి ప్రపంచ కప్ నెగ్గిన రెండో జట్టుగా నిలిచింది. అయితే, ఆ తర్వాత పొట్టి ప్రపంచ విజేత జట్టు మోసపోయిందనే విషయం మీకు తెలుసా.. తమకు జరిగిన మోసం గురించి పాక్ మాజీ క్రికెటర్ సయీద్ అజ్మల్ తాజాగా వెల్లడించారు. సయీద్ అజ్మల్ఒ క మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 2009 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత పాకిస్థాన్ అప్పటి ప్రధాని విజేత పాకిస్తాన్ జట్టులోని ప్రతి ఆటగాడికి 25 లక్షల రూపాయల చెక్కులు ఇచ్చారట. కానీ ఆ చెక్కులు బౌన్స్ అవ్వడంతో పాక్ ప్లేయర్లు ఎవరికీ ఒక్క రూపాయి కూడా దక్కలేదని సంచలన విషయాన్ని వెల్లడించాడు. ఒక పాకిస్థానీ యూట్యూబ్ ఛానెల్‌లో అతిథిగా పాల్గొన్న సయీద్ అజ్మల్ పొట్టి ప్రపంచ కప్ విజేతగా నిలిచాక తమకు ఎదురైన చేదు అనుభవాన్ని వివరించాడు. "మేము 2009 టీ20 వరల్డ్ కప్ గెలిచి పాక్ తిరిగి వచ్చినప్పుడు, మాకు డబ్బు రాలేదు.ఎందుకంటే మేము ఆ తర్వాత శ్రీలంకలో పర్యటించాం. పాకిస్థాన్ అప్పటి ప్రధాని మమ్మల్ని ఆహ్వానించి, ప్రతి ఆటగాడికి 25 లక్షల రూపాయల చెక్కులు ఇచ్చారు. ఆ రోజుల్లో అది చాలా పెద్ద మొత్తం అని అంతా సంతోషించాము. కానీ ఆ చెక్కులు బౌన్స్ అయ్యాయి" అని అజ్మల్ తెలిపాడు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్ అవుతాయని అజ్మల్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ చూసుకుంటారని ఆటగాళ్లకు చెప్పారు. కానీ ఈ బాధ్యతను ప్రధానియే చూసుకుంటారని ఛైర్మన్ చేతులు దులుపుకున్నారని అజ్మల్ వెల్లడించాడు. పాకిస్థాన్ క్రికెటర్లకు ఐసిసి నుండి వచ్చిన డబ్బు మాత్రమే దక్కిందని తెలిపాడు. 2009 తర్వాత పాకిస్థాన్ మళ్లీ %u%20 వరల్డ్ కప్ టైటిల్ గెలవలేదు. ముఖ్యంగా పాకిస్తాన్ లో శ్రీలంక క్రికెటర్లపై దాడి ఘటన తరువాత దశాబ్దానికి పైగా ఆ దేశంలో ఏ జట్టు పర్యటించలేదు. దాంతో పాక్ క్రికెట్ పూర్వ వైభవం కోల్పోయింది.

## క్రిస్ లిన్ సిక్సర్ల కింగ్ విధ్వంసం..

ఆస్ట్రేలియా విధ్వంసక బ్యాటర్ క్రిస్ లిన్ బిగ్ బాష్ లీగ్?లో తన ప్రతాపాన్ని మరోసారి చూపించాడు. 2025 సంవత్సరం ముగింపు వేళ ఆస్ట్రేలియా గడ్డపై సిక్సర్ల సునామీ సృష్టించి అభిమానులకు అదిరిపోయే విందును అందించాడు. బ్రిస్బేన్ హీట్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ తరపున బరిలోకి దిగిన లిన్.. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తూ తన జట్టుకు భారీ విజయాన్ని అందించాడు. కేవలం మ్యాచ్ గెలవడమే కాదు, ఈ క్రమంలో ఎవరికీ సాధ్యం కాని ఒక అరుదైన రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అడిలైడ్ స్ట్రైకర్స్ కెప్టెన్ మాథ్యూ షార్ట్ పరుగులు చేయడానికి తడబడగా, క్రిస్ లిన్ మాత్రం క్రీజులోకి వచ్చిన క్షణం నుంచే బంతిని బౌండరీల అవతలికి పంపడం మొదలుపెట్టాడు. కేవలం 41 బంతుల్లో 79 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 6 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. 190కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన లిన్ ధాటికి, 122 పరుగుల లక్ష్యాన్ని అడిలైడ్ జట్టు మరో 35 బంతులు మిగిలి ఉండగానే అలవోకగా ఛేదించింది. నాలుగో ఓవర్లో మిడ్ వికెట్ మీదుగా లిన్ బాదిన సిక్సర్ స్టేడియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మెరుపు ఇన్నింగ్స్ ద్వారా క్రిస్ లిన్ బిగ్ బాష్ లీగ్‌లో 4000 పరుగుల మైలురాయిని చేరుకున్న తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు 131 మ్యాచ్‌ల్లో 4065 పరుగులు చేసిన లిన్, ఈ లీగ్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాడు. ఇందులో ఒక సెంచరీ, 32 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా, బీబీఎల్ చరిత్రలో 200 కంటే ఎక్కువ సిక్సర్లు (226) కొట్టిన ఏకైక ఆటగాడు కూడా ఇతనే. 151 సిక్సర్లతో గ్లెన్ మాక్స్‌వెల్ రెండో స్థానంలో ఉన్నాడంటే, లిన్ రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. లిన్ గతంలో ఐపీఎల్‌లో కూడా 42 మ్యాచ్‌ల్లో 1329 పరుగులు చేసి సత్తా చాటాడు. లీగ్ క్రికెట్‌లో ఇంతటి ఘనమైన రికార్డు ఉన్నప్పటికీ, క్రిస్ లిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మాత్రం ఆ స్థాయిలో రాణించలేకపోయాడు. ఆస్ట్రేలియా తరపున 18 టీ20లు ఆడి కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. అలాగే 4 వన్డేల్లో 75 పరుగులు చేశాడు. గాయాలు, నిలకడలేమి కారణంగా జాతీయ జట్టులో ఎక్కువ కాలం ఉండలేకపోయినప్పటికీ, టీ20 ఫ్రాంచైజీ లీగ్స్‌లో మాత్రం లిన్ ఇప్పటికీ మోస్ట్ వాంటెడ్ బ్యాటర్ గానే కొనసాగుతున్నాడు.

## రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసం..



విజయ్ హజారే ట్రోఫీలో మహారాష్ట్ర కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో అద్భు తమైన సెంచరీతో చెలరేగిపోయాడు. ఉత్తరాఖండ్‌తో జరిగిన మ్యాచ్‌లో విపత్కర పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు వచ్చిన రుతురాజ్, బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. కేవలం మ్యాచ్ గెలవడమే కాదు, ఈ సెంచరీతో టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ స్థానానికి గట్టి పోటీని ఇస్తూ సెలెక్టర్లకు స్పష్టమైన సంకేతాలు పంపాడు. జైపూర్‌లో జరిగిన ఈ పోరులో మహారాష్ట్ర జట్టుకు ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. కేవలం 50 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 113 బంతుల్లో 124 పరుగులు చేసి జట్టు స్కోరును 331 పరుగులకు చేర్చాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, 3 సిక్సర్లు ఉన్నాయి. గైక్వాడ్ తో పాటు సత్యజీత్ బచ్చవ్ (56), రామకృష్ణ ఘోష్ (47) కూడా రాణించడంతో మహారాష్ట్ర భారీ స్కోరు సాధించింది. 332 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఉత్తరాఖండ్ ఏ దశలోనూ మహారాష్ట్ర బౌలర్లకు పోటీ ఇవ్వలేకపోయింది. సౌరభ్ రావత్ (56) మినహా మిగిలిన బ్యాటర్లంతా విఫలమవడంతో ఆ జట్టు 202 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఫలితంగా మహారాష్ట్ర 129 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బౌలింగ్‌లో రాజ్‌వర్ధన్ హంగర్గేకర్, సత్యజీత్ బచ్చవ్ తలో మూడు వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ సెంచరీ ఇప్పుడు టీమిండియాలో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా రుతురాజ్ ఓపెనర్ అయినప్పటికీ, ఈ మ్యాచ్‌లో నాలుగో స్థానంలో వచ్చి సెంచరీ బాదాడు. భారత వన్డే జట్టులో నంబర్-4 స్థానంలో శ్రేయస్ అయ్యర్ ఆడుతుంటాడు. ప్రస్తుతం అయ్యర్ గాయంతో జట్టుకు దూరంగా ఉండటంతో, అతని స్థానంలో గైక్వాడ్ పాగా వేసేలా కనిపిస్తున్నాడు. ఇటీవలే సౌతాఫ్రికాపై తన తొలి అంతర్జాతీయ వన్డే సెంచరీని నమోదు చేసిన రుతురాజ్, ఇప్పుడు న్యూజిలాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్‌కు ముందు మళ్ళీ సెంచరీతో మెరవడం విశేషం. గైక్వాడ్ ఇలాగే రాణిస్తే అయ్యర్ తిరిగి జట్టులోకి రావడం కష్టమేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

### కృణాల్ పాండ్యా 63 బంతుల్లోనే 109 పరుగులు

విజయ్ హజారే ట్రోఫీలో బరోడా కెప్టెన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ఆల్‌రౌండర్ కృణాల్ పాండ్యా శివమెత్తాడు. ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు తన భీకర ఫామ్‌తో ప్రత్యర్థి జట్లకు గట్టి హెచ్చరికలు పంపాడు. కేవలం 63 బంతుల్లోనే అజేయ సెంచరీతో విరుచుకుపడి, హైదరాబాద్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో భారీ స్కోర్లు సాధిస్తూ కృణాల్ ప్రస్తుతం పరుగుల వరద పారిస్తున్నాడు. రాజ్‌కోట్ వేదికగా హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో కృణాల్ పాండ్యా ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 63 బంతుల్లోనే 109 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇందులో 18 ఫోర్లు, ఒక సిక్సర్ ఉన్నాయి. 173.03 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ బరోడా స్కోరును 417 పరుగుల హిమాలయ శిఖరానికి చేర్చాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో ఇలాంటి మెరుపు ఇన్నింగ్స్ ఆడటం కృణాల్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.

## సర్ఫరాజ్ ఖాన్ విధ్వంసకర శతకం

ప్రతిష్టాత్మక విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్(75 బంతుల్లో 9 ఫోర్లు, 14 సిక్స్‌లతో) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. గోవాతో బుధవారం జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సర్ఫరాజ్ ఖాన్ పరుగుల సునామీ సృష్టించాడు. 9 ఫోర్లు, 14 సిక్సర్లతో వీర విహారం చేశాడు. ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోసాడు. అతని ధాటికి గోవా బౌలర్లు బెంబేలెత్తిపోయారు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన సర్ఫరాజ్ ఖాన్.. ఆరంభం నుంచే దూకుడు కనబర్చాడు. 56 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న సర్ఫరాజ్ ఖాన్.. సిక్సర్‌తోనే 150 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. 209.33 స్ట్రైక్‌రేట్‌తో పరుగుల విధ్వంసం సృష్టించాడు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ బౌలింగ్‌ను కూడా సర్ఫరాజ్ ఖాన్ చీల్చి చెండాడాడు. సర్ఫరాజ్ ధాటికి 8 ఓవర్లు బౌలింగ్ చేసిన అర్జున్ టెండూల్కర్ 9.75 ఎకానమీతో 78 పరుగులు సమర్పించుకున్నాడు. ఇతర బౌలర్లు కూడా ధారళంగా పరుగులిచ్చారు. సర్ఫరాజ్ ఖాన్ విధ్వంసంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 444 పరుగులు చేసింది. సర్ఫరాజ్ ఖాన్‌తో పాటు అతని తమ్ముడు ముషీర్ ఖాన్(66 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60), హార్దిక్ తోమోర్(28 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించారు. యశస్వి జైస్వాల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 46) తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. గోవా బౌలర్లలో వాసుకి కౌశిక్(2/60), లలిత్ యాదవ్(2/93) రెండేసి వికెట్లు తీయగా.. దర్శన్ మిసల్(3/98) మూడు వికెట్లు పడగొట్టాడు. దీప్ రాజ్(1/57) ఒక వికెట్ దక్కగా.. అర్జున్ టెండూల్కర్(0/78), శుభమ్ తరి(0/52) ధారళంగా పరుగులిచ్చుకున్నారు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో సర్ఫరాజ్ ఖాన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. వేలంలో చివర్లో దయతలచి మరి అతన్ని తీసుకుంది. సర్ఫరాజ్‌ను కొనుగోలు చేయడంపై అప్పట్లో సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సీఎస్‌కే ఫ్యాన్స్ కొందరు ఈ నిర్ణయాన్ని తప్పుబట్టారు. కానీ తాజా ప్రదర్శనతో అతను ఎంతటి విలువైన ఆటగాడో వారికి తెలిసొచ్చింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ సర్ఫరాజ్ ఖాన్ సెంచరీతో చెలరేగాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609